PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ప్రముఖ మాసపత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 | FOUNDER UDDHARAKA K. NAGESWARA RAO | సంపుటం 58 సంచిక 263

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతివారం తప్పక చదవండి!

మదరాసు | మంగళవారం | 27_12_1966 | ★★★ | THE ANDHRA PATRIKA | 6 పుటలు 10 పైసలు (విమానంద్వారా 14 పైసలు)

పంజాబు వ్యవహారం పరిష్కారానికి కొత్త ప్రయత్నాలు

పరిస్థితిపై కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు చర్చ: పరిష్కారంపై కేంద్రనాయకుల ఆశాభావం

శాంతిభద్రతల సంరక్షణకు మూర్తి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:

అకాలీతక్ పక్షాన శిరోమణి గురుద్వారా ప్రబంధక్ సంఘం అధ్యక్షుడు సర్దార్ దివన్‌సింగ్‌తో సహా ఆరుగురు అకాలీల ఆత్మాహుతిని యిరాళా, రేపు సంత్ ఫతేసింగ్ ఆత్మాహుతిని నివారించేందుకుగాను, నేడు అంతిమ ప్రయత్నాలు ప్రారంభమైనాయి.

ఆత్మాహుతి ప్రయత్నాలను ఉపవాసాలను విరమించవలసినదిగా ప్రధానమంత్రి చేసిన నాల్గవ విజ్ఞప్తిని తిరస్కరిస్తూ సంత్ ఫతేసింగ్ పంపించిన సమాధానం గతరాత్రి ప్రొద్దుపోయిన అనంతరం యిప్పటికు చేరింది. ఇవాళ ఉదయం కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశమై, పంజాబ్ వ్యవహారాన్ని సర్వముఖాలా గూర్చి కూలంకషంగా చర్చించింది. సమావేశం కంటే ముందు జరిగిన అనంతరం శ్రీ స్వరణ్ సింగ్ వచ్చారు. చర్చల్లో ఆయనకూడా పాల్గొన్నారు.

అమృత్‌సర్ నుంచి శ్రీ స్వరణ్‌సింగ్‌కు ఒక సందేశం వచ్చిందనీ, ఆ సందేశాన్ని ఆయన యీ సందర్భంలో పార్లమెంటరీ బోర్డు వారికి అందజేశారని తెలుస్తోంది.

సమాధానం యిచ్చారు.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నుక్‌సింగ్ ముసాఫిర్, ఢిల్లీనుంచి నేడు అమృతసర్‌కు చేరుకున్నారు అచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ యీ వ్యవహారం అతిసానుకూలంగా పరిష్కారం కావ గాచికి ప్రభుత్వంనన్ని ప్రయత్నాలు చేస్తున్నది ఇంకా మించిపోయింది లేదు. సంత్‌ఫతేసింగ్‌ను ఒప్పించటానికి నన్నాపాలు జరుగుతున్నాం నేను యివాళో రేపో హర్యానా ముఖ్యమంత్రిని గూడ కలుసుకొని మా పైనుడుతాను"అన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల సంరక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలు అవలం మూ ఉన్నదనీ యింత కంటే యిప్పుడు తాము వేరే చెప్పదగినది ఏమీ లేదని గూడాశ్రీ ముసాఫిర్ వివరం చేశారు.

పంజాబ్‌లో జరిగిన 24 గంటలలోను మరో 294 మందిని అరెస్టు చేయడం జరిగినట్లు అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఇంతవరకు పంజాబ్‌లో ఇట్లా 2370 మందిని అరెస్టుచేశారు.

చండీఘర్‌లో పరిస్థితి ప్రశాంతంగా వుంది. ముఖ్యస్థానాలలో పోలీసు పికెట్లు ఏర్పాట్లుచేశారు.

శాంతి సంరక్షణకు కిట్టుదిట్టాలు

చండీఘర్, డిశంబర్ 26: సంత్ ఫతేసింగ్ ఉపవాసదీక్ష, ఆత్మాహుతి సంకల్పంవలన ఏర్పడే ఎటువంటి పరిస్థితినైనా సరే తట్టుకోడానికి పీలుగా పంజాబు అంతటా కిట్టుదిట్టాలు మరింత దిట్టం చేయబడినాయి.

గోవధని నిషేధిస్తూ ఆర్డినెన్స్: రాష్ట్రపతికి శంకరాచార్యుల విజ్ఞప్తి: బహ్మచారి ప్రమాదస్థితి

పూరీ, డిసెంబర్ 26 జగద్గురు పూరీ శంకరాచార్యులవారు రాష్ట్రపతి డా రాధాకృష్ణన్‌కు ఒక తంతి పంపుతూ, గోవధ నిషేధిస్తూ తక్షణం ఆర్డినెన్సు జారీ చేయాలని మరల అభ్యర్థించారు

నిరాహారదీక్షను విరమించవలసిందిగా రాష్ట్రపతి చేసిన అభ్యర్థనకు సమాధానంగా స్వామివారు యీ జవాబు పంపారు

పూరీ శంకరులు నిరాహారదీక్షవూని నేటికి 37 రోజులైంది.

రాష్ట్రపతి చేసిన అభ్యర్థనను సానుభూతితో పరిశీలించ వలసిందిగా సర్వదలీయ గోరక్ష మహిళాయాన సమితికి పంపుతున్నట్లు స్వామి వారు వెల్లడించారు

పూరీ శంకరుల బ్లడ్‌ప్రెజర్ 98/70 వున్నది నాడి నిముసానికి 70సార్లుకొట్టుకొంటున్నది హృదయ స్పందనం కొంచెం బలహీనంగా ఉన్నది.

స్వామిపాదు చాలా నీరసంగా వున్నారనీ, కళ్లు, కండరాలు వాపులుగా వున్నాయనీ, గోవధను తక్షణం నిషేధించ వలసిందిగాను యీరోజేక పొయిన్నారవి దైవికపూజా సమయాయి యాన్ని గూడా తగ్గించుకోవలసి వచ్చిందనీ వారు అన్నారు

ఆయనకు పరీక్షచేసిన వైద్యులన్నారు స్వామి వారు స్నానాదికాలు కూడా తగ్గించారనీ, బరువు 31పౌన్లు తగ్గిందనీ వారు అన్నారు

ప్రభుదత్త బ్రహ్మచారి ప్రమాద పరిస్థితి

ఇదియిలా వుండగా యిదే సమస్యపై బృందావన్ ఆశ్రమంలో నిరాహారదీక్ష సాగిస్తున్న గోరక్ష మహిళాయాన సమితి అధ్యక్షులు శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారి ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు అలహాబాద్‌కు అందిన వార్తల వల్ల తెలుస్తోంది శ్రీ బ్రహ్మచారి అస్మారకంలో వున్నట్లు యీ వార్త వల్లడించింది

అలహాబాద్ పురప్రముఖులు కొందరు ప్రధాని, దేశీయాంగమంత్రులకు టెలిగ్రాములు పంపుతూ శ్రీ బ్రహ్మచారి, పూరీ శంకరుల ప్రాణాలను రక్షించ వలసిందిగాను, గోవధను తక్షణం నిషేధించ వలసిందిగాను అభ్యర్థించారు

అమృత్‌సర్‌కు హుకుంసింగ్ ప్రయాణం

న్యూఢిల్లీ, డిశంబర్ 26: లోక్‌సభ సభాపతి శ్రీ హుకుంసింగ్ ప్రత్యేక విమానంలో అమృత్‌సర్‌కు బయలు దేరి వెళ్లారు. అచ్చట ఆయన సంత్ ఫతేసింగ్‌ను, ఇతర అకాలీ నాయకులను కలుసుకుంటారు.

ఆయనతోకూడా శ్రీ ఉత్తమ్ సింగ్‌దుగ్గల్, (ఎం. ఎల్. ఏ.), శిరోమణిగురుద్వారా ప్రబంధక్ సంఘం కార్యదర్శి శ్రీ లక్ష్మణ్ సింగ్‌లు గూడా వెళ్లారు.

'ఫతేసింగ్ ఒత్తిడికి కేంద్రం లొంగరాదు'

ప్రధానికి యోగిరాజ్ లేఖ

చండీఘర్, డిశంబరు 26. సంత్ ఫతేసింగ్ పట్టిడిపై ప్రభుత్వం, ప్రజల అభిప్రాయాలను గనుక తృణీకరిస్తే "నేనక ప్రజకుటం నిస్పృయోజనమవి 56 నిళ్ల ప్రాయంగల విజ్ఞనయ సమాజీ నాయకుడు యోగిరాజ సూర్యదేవ్ ప్రధానమంత్రికి వ్రాసిన లేఖలో స్పష్టం చేశారు

సంత్ ఫతేసింగ్ నిరాహారదీక్షను విరమిస్తూ యోగిరాజ డిశంబరు 17 నుంచి నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు.

భాక్రా ప్రాజక్టును పంజాబ్‌కు అప్పగించాలనీ, చండీఘర్‌ను పంజాబ్‌లో చేర్చాలనీ సంత్ కోరుతున్న కోర్కెలు సరిపడ్డ సం 30 సిఫార్సులకు, కేంద్రప్రభుత్వ నిర్ణయాలకు సవాలని ఆయన వ్రాశారు.

ఫతేసింగ్ అనుయాయులు సలుగురి అరెస్టు

అమృత్‌సర్, డిశంబరు 26. సంతాల్ విధాన సభలో అకాలీ వర్గం నాయకుడు(సంత్ అనుయాయులు) శ్రీ గుర్‌నామ్ సింగ్‌ను భద్రత చట్టంలోని 9 వ సెక్షన్ క్రింద యీ ఉదయం నిర్బంధంలోకి తీసుకున్నారు.

శ్రీ గుర్‌నామ్‌సింగ్‌తోపాటు యింకో ముగ్గురు అకాలీ కార్యకర్తలను గూడా నగర పోలీసులు అరెస్టు చేశారు

పరిస్థితిపై కాబినెట్ సమీక్ష

న్యూఢిల్లీ, డిసెంబరు 26:

అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ కొనసాగిస్తున్న నిరాహారదీక్షను, ఆత్మాహుతి సంకల్పాన్ని విరమించవలసినదిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ తిరిగి విజ్ఞప్తి చేశారు.

సంత్ ఫతేసింగ్ రాత్రి అమృత్‌సర్‌లో విలేఖరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం ఆ విజ్ఞప్తికైనా వివేకంతో తన కోర్కెలను ఆమోదించడానికి అంగీకరిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

ఇదిలా ఉండగా అమృత్‌సర్ నగరంలో పరిస్థితి యింతవరకు ప్రశాంతంగానే ఉంది పరిపాలన భద్రతకు బాధ్యులైన సైనిక బలాలు, కేంద్ర రిజర్వు పోలీసులు, నగరంలో గస్తీ తిరుగుతున్నారు సమస్యాత్మకమైన వాళ్లే మార్గాల నన్నిటిని పోలీసుల కాపలా కాస్తున్నారు

సంత్ ఫతేసింగ్ పరిస్థితి త్వరత్వరగా క్షీణించిపోతున్నట్లు వైద్యులు జారీచేసిన ప్రకటన పేర్కొన్నది

ఇదిలా ఉండగా, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్‌నుక్‌సింగ్ ముసాఫిర్ రాత్రి మళ్లీ ప్రధానిని కలుసుకొని రాష్ట్ర పరిస్థితిని గురించి చర్చించారు

సంత్ ఫతేసింగ్ వ్రాసిన తాజా లేఖను ప్రధానమంత్రి, రాత్రి శాంతిచర్చలనుంచి తిరిగి వస్తున్న మీదట చూసుకున్నారు ఆ వెంటనే దీక్షా విరమణను గురించి విజ్ఞప్తి చేస్తూ సంత్‌కు ఆమె తంతివార్త పంపారు

రెండురోజుల క్రిందట, రాష్ట్రపతి డా సర్వేపల్లి రాధాకృష్ణన్ అకాలీ నాయకులకి చేసిన్న విజ్ఞప్తిని గూడా ఆమె యిందులో ప్రస్తావించారు

కోర్కెల సాధనకు సంత్ ఫతేసింగ్ ఆమరణ నిరాహారదీక్షను కొనసాగిస్తున్న పంజాబు విడనాడవలసినదిగా ప్రధానమంత్రి ఆయనకు విజ్ఞప్తి చేయటం యిది వాల్గవసారి

పంజాబ్ పరిస్థితిని గురించి అత్యున్నత స్థాయిలో ప్రభుత్వ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమీక్షించిన అనంతరం ఆమె యీ తంతివార్త పంపించారు

సంత్ ఫతేసింగ్ నిన్న పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రవంగించినప్పుడు సువర్ణదేవాలయ ప్రాంతంలో కర్ఫ్యూ విధించడంకు ప్రభుత్వ చర్యను ఖండించారు అది తెలివైన పని కాదన్నారు ఈ సమస్య పరిష్కరించటానికి కొత్త ప్రతిపాదనలు ఏవైనా ఆలోచనలో ఉన్నదీ లేనిదీ తనకు తెలియదనీ ఆయన చెప్పారు.

సైన్యం తరలింపు

అమృతసర్, డిశంబర్ 26 అమృతసర్‌లో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదనీ, పరిపాలన భద్రతకు బాధ్యులైన సైనిక బలాలు, కేంద్ర రిజర్వు పోలీసులు నగరం అంతటా గస్తీ తిరుగు తున్నారనీ రాత్రి ప్రొద్దుపోయిన తరువాత అందిన వార్తలు వెల్లడి తెలియ చేశారు

విదేశీ సారా దొంగరవాణా నిందితునికి అర్థనెల శిక్ష విధింపు

మద్రాసు, డిసెంబర్ 26 : 1,400 సీసాల విదేశీ సారాను మద్రాసుకు దొంగ రవాణా చేసినట్టు ఆరోపించ బడిన నేరంలో మద్రాసు పాండిబజార్ వాస్తవ్యులు నారాయణపెట్టికి ఆరు నెలల కటిన నరకం విధించబడింది

ఇతడు 1483 విదేశీ సారాబుడ్లు పుదుచ్చేరినుంచి మద్రాసుకు కారులో దొంగచాటుగా తీసుకుని వచ్చాడని రహస్య పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్థర్‌పాల్ లోగడ ఆరోపణ చేశారు ఇతనితోపాటు మరియిద్దరిమీద కాంచీపురం సబ్ మేజిస్ట్రేటు కోర్టులో నేరం ఆరోపించబడింది

ఈనేరాన్ని సబ్‌మేజిస్ట్రేట్ శ్రీ శివదాసం బరం విచారణ జరిపి, నారాయణపెట్టికి ఆరు నెలల కటినశిక్ష, మరో 500రూపాయలు జరిమానా విధించారు.

రెండు సింగిల్స్ పోటీలలోను భారత్‌పై ఆస్ట్రేలియా గెలుపు

మెల్బోర్న్, డిశంబర్ 26 రెండు సింగిల్స్ పోటీలలోను భారత్‌ను, ఆస్ట్రేలియా సునాయాసంగా ఓడించినందున డేవిస్ కప్‌ను భారత్ గెలుచుకొనగలదేమో అన్న చిరు ఆశకుకూడా అస్కారం లేకుండా పోయింది

కూయింగ్ కోర్టులో నేడు ప్రారంభమైన డేవిస్‌కప్‌కట్టకడపటి (చాలెంజిరవుండ్) పోటీలో మొదటి సింగిల్స్ మ్యాచిలో రామనాథన్ కృష్ణన్‌ను, ఫ్రెడ్‌స్టోలే 6—3, 6—2 6—4 గేములతోను, రెండవసింగిల్స్ మ్యాచిలో జయ దీప్‌ముఖర్జీని, రాస్‌ఎమర్సన్ 7—5, 6—4, 6—2, - గేములతోను వోడించి వేశారు.

డేవిస్‌కప్ చరిత్రలో చాలెంజిరవుండ్‌లో మొదటఅడుగుపెట్టిన భారతీయుడుగా కృష్ణన్ పేరును విధించడం తప్పితే వేటిపోటీల్లో భారత్‌కు జరిగిన మేలు మరేదీలేదు

ఆస్ట్రేలియా మేటి ఆటగాళ్ళలో స్టెట్ ద్వితీయుడు వింబుల్‌డన్ మాజీ చాంపియన్ ఎమర్సన్ ప్రథముడు.

కృష్ణన్— స్టెట్ పోటీలో సర్వాధిపత్యం కనపరించారు. తిరుగులేని విధంగా సర్వీస్‌చేశారు కుడి, ఎడమలలో ఎటువచ్చినా బంతిని కృష్ణన్ తప్పలేక పోయారు. కృష్ణన్ మొత్తానికి జీలాగా కన్పించారు. ఎక్కడా ప్రతిభ గోచరించలేదు.

ఓటమి కారణాలు

గ్రాస్‌కోర్టు వున్న పరిస్థితి కృష్ణన్‌కు చాలా కొత్తగా కన్పించింది ఆస్ట్రేలియాలోమామూలుగా వాటికంటే బరువైన, గట్టిదైన బంతులు ఆటలో వుపయోగిస్తారు. ఏదో కళాకారుని కుంచెలా మన్నితంగా బంతిచేసే కృష్ణన్‌కు, గత చివర్లకు యుక్తితో బంతిచేసే కృష్ణన్‌కు ఈతరగతిబంతులుఅనుకూలమైనట్లు తోస్తున్నది. కృష్ణన్‌కు తన సర్వీస్‌పైన సంపూర్ణ నమ్మకంలేక పోయింది విషమ పరిస్థితులలో వచ్చిన ప్రయోజనాన్ని వినియోగించుకోలేకపోయారు.

మొత్తం మ్యాచీలో రెండుసార్లు మాత్రమే ఆయన సర్వీసులో మొదటిబంతి దిగింది అంటే ఆయన పరిస్థితి వూహించవచ్చు. సర్వీస్ రెండవబంతిలో అంత బలంలేదు ఆటువంటి పరిస్థితిలో స్టెట్ తన కోర్టు మధ్యవరకు వచ్చి కృష్ణన్ సర్వీస్‌బంతులను పీరంగిగుండ్రనలె త్రిప్పికొట్టాడు ఒక్కక్కసారి కృష్ణన్‌కు అందకుండా బంతి ఎత్తుగా పడిలేవారు

మంగళవారంనాడు డబుల్స్ పోటీ జరుగుతుంది నివ్వటివార్త ప్రకారం భారతజట్టులో కృష్ణన్, ముఖర్జీలు వుండగలరు

బుధవారంనాడుమొదటి సింగిల్స్‌లో కృష్ణన్ విమర్సన్‌లు, రెండవ సింగిల్స్‌లో ముఖర్జీ, స్టెట్‌లు పోటీ చేస్తారు.

వచ్చే ఎన్నికలలో బెజవాడ గోపాలరెడ్డి పోటీచేయరు: ముఖ్యమంత్రి వెల్లడి

ఒంగోలు లోక్‌సభ స్థానానికి అభ్యర్థిగా సినీనటుడు కొంగర జగయ్య నియామకం

హైదరాబాద్, డిసెంబర్ 26: వచ్చే ఎన్నికలలో లోక్‌సభకు మాజీ కేంద్రమంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి పోటీ చేయడం లేదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు ఢిల్లీనుండి తిరిగి వచ్చినవెంటనే యిక్కడ ప్రకటించారు.

కేంద్ర ఎన్నికలసంఘం డా॥ గోపాలరెడ్డిని కావలి పార్లమెంటరీ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించటం పాఠకులకు విదితమే.

ఇప్పుడు కావలి నియోజకవర్గంనుండి లోక్‌సభకు కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ దాన్నలూరు కోటారెడ్డి పోటీచేస్తారని ముఖ్యమంత్రి అన్నారు.

ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గానికి కాంగ్రెసు అభ్యర్థిగా సినీ నటుడు శ్రీ కొంగర జగ్గయ్యని నిర్ణయించినట్లుకూడా శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

నాగిరెడ్డికి పి. ఎస్. పి. పోటీ మరికొన్ని స్థానాలకు అభ్యర్థుల నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

బంగుళూరు, డిసెంబర్ 26· ప్రజా సోషలిస్టు పార్టీ ఆంధ్ర శాసన సభ అనంతపురం నియోజక స్థానానికి శ్రీ ఎం రామ అభ్యర్థుడు ఎన్ టి గోపే చెప్పారు

కేంద్ర రావుమ అభ్యర్థిగా నిర్ణయించింది అంటే వీరు అతివాద కమ్యూనిస్టులభ్యర్థి టి నాగిరెడ్డికి పోటీ గా వుంటారన్నమాట

ప్రజా సోషలిస్టు పార్లమెంటరీ సంఘం మొన్న నిన్నా ఇక్కడ సమావేశమై దేశం మొత్తం మీద 30 శాసన సభస్థానాలకు21లోక్‌సభ స్థానాలకూ అభ్యర్థులనూ నిర్ణయించింది

ఇంతకుముందు ఈసంఘం ఒక అభ్యర్థి జాబితా ప్రకటించింది తిరిగి వచ్చేవి 5, 6 తేదీలలో భోపాల్‌లో సమావేశమై తుది జాబితా తయారుచేస్తుంది

మొత్తం మీద 150 లోక్ సభ స్థానాలకు 800 శేక 900 శాసన సభ స్థానాలకు తమ పార్టీ పోటీ చేస్తుందని పి ఎస్ పి వివరం

చంద్రగోళం కొత్తచిత్రాలు

మాస్కో టెలివిజన్‌లో ప్రదర్శనం

మాస్కో, డిసెంబర్ 26· చంద్రగోళంలో మొన్న శనివారంనాడు లూనా—13 పంపిన కొత్తదాయా చిత్రాలు రెండురాత్రి ఇక్కడ టెలివిజన్‌లో ప్రదర్శించారు.

అగోళంలోని శిలామయ ప్రదేశం ఈచిత్రాలలో మనోహరంగా కనిపించింది దగ్గరనుండి తీసినట్లున్న ఈచిత్రాలు చాలా బాగావచ్చాయి లూనా—13ఫిల్ముతో ఈచిత్రాలు తీసిభూమి మీదకు ప్రసారం చేస్తోంది.

తిరుపతి రేషన్ దుకాణాలలో 'పేరుమాత్రం' బంగారుతీగలు:' సరుకుచూస్తేనా సిరకం

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, డిసెంబర్ 26 తిరుపతి రేషన్ దుకాణాలలో దాదాపురెండువేలనుంచి పాతికపోయిన వానిరకం బియ్యం యిస్తున్నారు నన్నగావున్న యీబియ్యం పేరుమాత్రం బంగారుతీగలు వండితే అన్నం పాలిపోయి మెతుకులు పురుగులమాదిరి కన్పిస్తాయి అన్నం అతితేలికగా కాగితం పూలలాగా ఎగిరిపోతుంది.

ఎంతకారం, వుప్పు తగిలినా అన్నపిండి మాత్రం రుచిగా వుండదు తినటానికి బుద్ధి పుట్టదు తిన్నాకతీరదు కడుపులో బల్లగా వుండదు అప్పంఎండిపోయిన్ మాదిరిగా వుంటుంది.

తెల్లారుబియ్యం తినటానికి అలవాటు పడిన తిరుపతి ప్రజలకు యిలాంటి బియ్యం సరఫరా చేయడం, తెల్లారుబియ్యం యితర రాష్ట్రప్రాంతీయులకు తెల్లారుమొలకలుకుల సరఫరాచేయడం దురదృష్టకరం

బ్లాకు మార్కెట్‌లో కొనగలిగిన ప్రజలకు మంచిబియ్యం దొరుకుతున్నాయి మిగతాప్రజలు యీ మగ్గిపోయిన బియ్యం తినలేక బాధపడుతున్నారు

చిత్తూరు జిల్లా అధికారులు యీ విషయమై తగు శ్రద్ధవహించి మంచిబియ్యం సరఫరా చేసేందుకు ప్రయత్నించాలని తిరుపతివాసులు కోరుతున్నారు.

ఫతేసింగ్‌కు పధాని తుది విజ్ఞప్తి: సంత్ మంకుపట్టు: అమృత్‌సర్‌లో సైన్యం: పరిస్థితిపై కాబినెట్ సమీక్ష

న్యూఢిల్లీ, డిసెంబరు 26:

అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ కొనసాగిస్తున్న నిరాహారదీక్షను, ఆత్మాహుతి సంకల్పాన్ని విరమించవలసినదిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ తిరిగి విజ్ఞప్తి చేశారు.

సంత్ ఫతేసింగ్ రాత్రి అమృత్‌సర్‌లో విలేఖరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం ఆ విజ్ఞప్తికైనా వివేకంతో తన కోర్కెలను ఆమోదించడానికి అంగీకరిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

ఇదిలా ఉండగా అమృత్‌సర్ నగరంలో పరిస్థితి యింతవరకు ప్రశాంతంగానే ఉంది పరిపాలన భద్రతకు బాధ్యులైన సైనిక బలాలు, కేంద్ర రిజర్వు పోలీసులు నగరం అంతటా గస్తీ తిరుగు తున్నారనీ రాత్రి ప్రొద్దుపోయిన తరువాత అందిన వార్తలు వెల్లడి తెలియ చేశారు

ఇక అధికారులు ముందు జాగ్రత్త కోసం తీసుకోవలసిన చర్య తీసుకోవటం పూర్తి అయింది కేంద్ర రిజర్వుపోలీసు బలంనుంచి పరిపాలన భద్రతాదళాల నుంచి అదనపు దళాలు యీ ఉదయం చేరుకున్నట్లు వార్త అందింది.

అకాలీదళంలో మాస్టర్ తారాసింగ్‌వర్గం కార్యదర్శి, శ్రీ ఆత్మాసింగ్ రాత్రి ఒక ప్రకటన చేస్తూ, దళం కార్యకర్తలందరూ శాంతంగా ఉంటూ, ఏమైన సమస్యలకి హిందూసిఖ్కు ఐకమత్యాన్ని కాపాడవలసినదిగా విజ్ఞప్తి చేశారు

ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయవద్దని గూడా ప్రజలను ఆయన కోరారు.

వేరువేరు గవర్నరు, హైకోర్టులు: కేంద్రంఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 26 రెండు రాష్ట్రాలకు వేరు వేరు గవర్నర్లు హైకోర్టులు ఏర్పాటు చేయాలని పంజాబ్,హరియానా ముఖ్యమంత్రులు నిన్న సమిపిగా చేసిన అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుందని రాత్రి ప్రొద్దుపోయిన తరువాత తెలిసింది

వేరు వేరుగా గవర్నర్లను వచ్చే ఏప్రిల్1 వాటికి- నియమించవలసినదిగా వారు కోరి వున్నారు

చండీఘర్‌ను, పంజాబీభాష మాట్లాడే ప్రాంతాలని చెప్పుకున్న కొన్ని ప్రాంతాలను భాక్రా నంగల్ ప్రాజెక్టును పంజాబ్‌కు బదిలీ చేయటాన్ని గురించి యింకా నిర్ణయం చెయ వలసి ఉంది

ఈవిషయాల్లో మార్పులు ఏవైనా వస్తే ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలనుంచే రావాలని యిక్కడి భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈసమస్యల పరిష్కారానికి వారు మూడంచే ఎట్టి సూత్రాలు ఏవైనా కేంద్రం పరిశీలిస్తుందని భావిస్తున్నారు

కేంద్రం వైఖరి : కాబినెట్ సమావేశం ఆమోదం

పంజాబ్ సమస్యపైన, సంత్ ఫతేసింగ్ సంకల్పించిన ఆత్మాహుతిపైన కేంద్ర ప్రభుత్వం యొక్క వైఖరిని కాబినెట్ మంత్రులు కాంగ్రెసుపార్టీ నాయకులు పాలకులైన అత్యున్నత స్థాయి సమావేశం మొత్తం మీద ఆమోదించింది.

ఈ సమావేశానికి పాలకులైన వారిలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ శ్రీ మొరార్జీ దేశాయ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల ముఖ్యమంత్రులు శ్రీ గుర్నుక్ సింగ్ ముసాఫిర్, శ్రీ భగవత్‌దయాల్ శర్మ ఉన్నారు

సంత్‌ను కలుసుకోవడం కోసం ప్రధానమంత్రి దూతను ఒకరిని పంపాలనే ఆలోచన ఏదీలేదని కేంద్రహోంమంత్రి శ్రీ చవాన్ తెలియ చేశారు

పాఠకులకు మనవి

ప్రస్తుతం మనదేశంలోని అన్ని వార్తాపత్రికలు అనేకసమస్యలను ఎదుర్కొంటూ పత్రికా ముద్రణ జరుపవలసి వస్తూయున్నది వార్తాపత్రికలకు కావలసిన న్యూస్ ప్రింటు వెల అధికమగుటయే గాక పత్రికల ఉత్పత్తికగు ఇతరఖర్చులు గూడావిపరీతముగా పెరిగిపోయినవి. కనుక పత్రికల వెలలు ఎక్కువ చేయుట అత్యవసరమైనది.

1-1-1967 వ తేదీ నుంచి 'ఆంధ్రపత్రిక' చందా రేట్లు యీ దిగువ వివరించిన విధంగా యుంటాయి. పాఠకులు, న్యూస్ ఏజెంట్లు ఎప్పటివలెనే మాతో సహకరించ వలసినదిగా కోరుచున్నాము.

ప్రస్తుత చందా మొత్తములు 1-1-67 నుంచి కొత్త రేట్ల కనుగుణంగా సవరించబడుతాయి.

	రూ.	పై.
ఆంధ్రపత్రిక దినపత్రిక 1కి ...	0	12
" ఆదివారం సంచికి 1కి	0	15

విమానంద్వారా భారతదేశం లోపల

దినపత్రిక 1కి	-	0-16 పై.
ఆదివారం సంచిక	-	0-20 పై.

చందా వివరాలు

		పోస్టుద్వారా రు	పై	ఏజెంటుద్వారా రు	పై
1 సంవత్సరము	...	51	00	44	00
6 నెలలు	...	25	50	22	00
3 నెలలు	...	12	75	11	00
1 నెల	...	4	25	3	75

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ఆహ్వానము

బిజోలు తాలూకా పెదపట్నం గ్రామ అలకు మంద్ర శ నెం 23నుంచి 30వరకు జరుగు శ్రీ వెంకటేశ్వర పారాయణ మహోత్సవములో భక్తులెల్లరు పాలొ ని తరించ ప్రార్థన శ్రీ సీతారామ నామ సప్తాహ భక్త బృందము.

వ్యాపారము

రు. 110/- విలువగల మా మేడ్ ట్రాన్సిస్టర్‌ను రిటైల్ విక్రయించి వెలకు రు 500/- సంపాదించుకొండి మా నాణ్యత పరిశుద్ధతలకు కాంపిల్ ట్రాన్సిస్టర్ నకు వ్రాయండి Jagee & Co (APM) P B 1115 Delhi-6

వ్యాపారము

అందమైన బంగళూరు, బనారసీ పీరలు విక్రయించి వెలకు రు. 700/- వరకున సంపాదించుకొనండి. ఉచిత క్యాటలాగుకు, రు. 100/- విలువగల 5 పీరల సాంపిల్ పెట్టుకు వ్రాయండి.

Bangalore Saree Mills, APM) Ajmeri Gate, Delhi-6



డి షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ క్రిట్ హౌస్, 4 ఎస్ప్లెనేడ్, ఈస్ట్ పారాలోడ్, బొంబాయి-1

స్టేయిట్స్/మద్రాస్

S.S. 'మహాపంది'

పై నౌక ప్రయాణీకులతో పింగళూరు, పోర్టు బ్లెయిర్ హోం మరియు పినాంగులకు బయలుదేరి నాగపట్నము నకు 29-12-1966 తేదీ ఉ॥ 7 గంటలకును, మద్రాసు నకు 30-12-1966 తేదీ ఉ॥ 7 గంటలకును వచ్చి చేరుతుంది. నౌక రేవు చేరగానే ప్రయాణీకులు నౌకనుండి దింపబడుదురు. మద్రాసు ప్రయాణీకులు వార్తుక్వేలో దింపబడుదురు. వివరాలకు:

కే.పి.పి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో.
41, తంబిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 22761 తంతి: 'SHIPINDIA'

మరియు
వెండకళాల, నాగపట్నము.
ఫోన్: 72 తంతి: 'SHIPINDIA'

ఆంధ్రా యూనివర్శిటీ

నోటిఫికేషన్

ఎగ్జామినేషన్‌కోసం దరఖాస్తు ఫారమునకు ఇప్పటివరకు ఒక రూపాయి వార్షిక చేస్తూ వున్న నిబంధనను 1967 పై ఎడాది నుంచి మినహాయించినప్పట్లు యూనివర్శిటీ విద్యలుంచుకొన్నది ప్రజల ఎరుక నిమిత్త ము ఇందువలన తెలియజేయబడినది ఇకమీదట ఎగ్జామినేషన్ దరఖాస్తు ఫారములకు అభ్యర్థులు సొంత చిరునామా గల 9"×4" స్టాంపులు అంటించిన కవరు ను అభ్యర్థనతో జతపర్చి తముకు పి పరీక్షకు దరఖాస్తు కావలయు గా ఆ పరీక్ష పేరును తెలియజేసినయెడల ఫారములు ఉచితముగ పంపబడును ఎగ్జామినేషన్ రుసుము రు 75/— లో మార్పు లేదు ఎక్కువ ఫారములు కావలసిన మరియు స్వంత చిరునామా గల కవర్లు జత చేయని దరఖాస్తులు పరిశీలించబడవు

పి వి వి శేషగిరి,
రిజిస్ట్రార్

ఆంధ్రప్రదేశ్ హెచ్ ఆర్ & సి. ఇ. (పరిపాలన) శాఖ కమిషనరు వారి కార్యాలయము, హైదరాబాద్-20.

నోటీసు దరఖాస్తు నెం ఎం పి 213/66 తేది 7-12-66

1951 మద్రాసు హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల చట్టము 19, సెక్షన్ 29 (1) ప్రకారము నోటీసు

కడప జిల్లా ప్రొద్దుటూరు తాలూకా ప్రొద్దుటూరు గ్రామంలోగల శ్రీ అగస్తీశ్వర స్వామి దేవాలయపు ట్రస్టీ సోదరు ఆలయము నకు చెందిన డోర్ నెం. 6/286, 6/283 ఎ మరియు 6/283 బి భవనములను వార్షికఅద్దె రు. 110/-వంతున 15 సంవత్సరములపాటు ప్రొద్దుటూరుకు చెందిన శ్రీ టి కె వాసుదేవ అయ్యర్‌కు 15 సం. బు దీర్ఘకాలపు లీజుకు చట్టములోని సెక్షను 29 (1) క్రింద యిచ్చుటకుగాను అనుమతి కోరుచూ దరఖాస్తు దాఖలు చేసియున్నారు ఈ విషయంలో ఆసక్తి గల వ్యక్తులు తమ అభ్యంతరములు వ్రాత పూర్వకముగా ఈ కార్యాలయమున 25—1—67 తేదీన, లేక అలోగా దాఖలు చేయ కోరబడుచున్నారు

పై వ్యవహార విషయమగా కమిషనరు వారిచే హైదరాబాద్‌లోగల వారి కార్యాలయమున 25-1-1967 తేదీ మధ్యాహ్నము 2 గంటలకు విచారణ జరుపబడును. పైదరు విచారణకు హాజరుకానిపక్షమున ఎక్‌పార్టీగ నిర్ణయము తీసుకొనబడును.

మెమ్యూలు

ఎ. చేయదలచిన వ్యవహారము యొక్క తరహా : 15 సంవత్సరముల దీర్ఘకాలపు లీజు.

బి. వ్యవహారము కు సంబంధించిన ఆస్తి యొక్క వివరము: వేరే నెంబరు పిస్తీర్ణము మరియు ముసిపిపాలిటి హద్దులతో గాని లేక పట్టణపు సిటీ హద్దులతో గాని వున్నట్లయితే వార్డు నెంబరు, ఇంటి నెంబరు వగైరా.

గ్రామం పేరు ప్రొద్దుటూరు డోర్ నెంబరు: 6/286, 6/283 A, 6/283 B

సి. లీజు కాలము పూర్తి అయిన పిమ్మట భవనములను సీటి పరవర, విద్యుచ్ఛక్తి సీట్లింగు ఉన్నంటలో తిరిగి అప్పగించవలయును

కే. గోపాలన్,
పర్సనల్ అసిస్టెంట్.

(కనిష్ఠ రు ఉత్తర్వులతో)

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ డివిజన్ — మెకానికల్ బ్రాంచి

టెండరు నోటీసు No B/TP7/P/CAC/15-12-66

1967—68 సంవత్సరములో 12 నెలలపాటు ఈ క్రింద తెలిపిన లోకోషెడ్లకు అవసరమైన ఆయిల్ పాండ్లింగ్ బొగ్గు బూడిద రోడు వసులకు సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2 డివిజనల్ మేనేజర్ దక్షిణమధ్యరైల్వే, విజయవాడవారికి టెండరు ఫారము ఖరీదు క్రింద రు 5/- (అదు రూపాయలు మాత్రం) చెల్లించి (ఎట్టి పరిస్థితులలోనూ తిరుగు జమచేరాదు) పొందిన రసీదును డివిజనల్ సూపరింటెండెంట్ (మెకానికల్) దక్షిణ మధ్యరైల్వే విజయవాడ వారికి దాఖలుపర్చి పొందిన నిర్ణీత టెండరు ఫారములలోనే సీలు చేయబడిన కవర్లలో టెండరు దాఖలు పర్చవలయును.

3 పొందిన చేయవలసిన సుమారు పరిమాణము, టెండరు సమూరు విలువ మరియు వెళ్లించవలసిన ధరావత్తు సొమ్ము ఈ క్రింద ఆయా షెడ్డుల కెదురుగా యివ్వబడినవి. ధరావత్తు సొమ్ము డివిజనల్ మేనేజర్, దక్షిణమధ్యరైల్వే, విజయవాడ వారిచే 19-1-1967 మధ్యాహ్నం 3-00 గంటలలోగా మాత్రమే తీసుకొనబడును.

నెం	షెడ్డుపేరు	ధరావత్తు సొమ్ము	పాలుకు పొండిలో చేయవలసిన పని పరిమాణము ఫర్లాంగులలో	పని కాంట్రాక్టు విలువ	కాల పరిమితి
		రు	ఘ మీ.	రు.	
1	విజయవాడ	1 120	28,105	22,375	1—4—67 నుంచి 31—3—1968 వరకు
2	తెనాలి	125	3,105	2,480	"
3	విజయవాడ	2 200	28 478	43,902	"
4	రాజమండ్రి	1 540	24 800	30,755	"
5	కాకినాడ	200	1 510	3,965	"
6	భీమవరం	215	310	4,240	"
7	మచిలీపట్నం	100	440	795	"
8	గుంటూరు	140	1 275	2,760	"
9	దొనకొండ	670	24 000	13,365	"
10	నంద్యాల	450	20 000	8,380	"
11	మార్కాపురం	190	905	3,800	1—6—1967 నుంచి 31—5—1968 వరకు

5 టెండరు ఫారములు పోస్టుద్వారా పొందదలచినవారు పంపించు మనిఆర్డరులు 12—1—1967 తేది మధ్యాహ్నం 3 గంటల తర్వాత డివిజనల్ మేనేజరుచే అందకపోవు పక్షాన టెండర్లు వ్యయముగా డబ్బుచెల్లించి ఫారములు పొందినవారు తమ టెండర్లు డివిజనల్ మేనేజర్, దక్షిణమధ్యరైల్వే విజయవాడవారికి 16-1-1967 తేది మధ్యాహ్నం 3 గంటలలోగా చెల్లించవచ్చును

6 టెండరులో పాటు యిటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్ జతపర్చవలెను అట్లు జతపర్చని టెండర్లు పరిశీలించబడవు.

7 టెండరును 20—1—1967 తేది మధ్యాహ్నం 3 గంటలకు డివిజనల్ సూపరింటెండెంట్ వారి కార్యాలయము మెకానికల్ దక్షిణ మధ్యరైల్వే విజయవాడలో హాజరైన టెండరుదారు లేక వారి ప్రతినిధుల ఎదుట తెరువబడును. పదరు అధికారి నిర్ణయము తెలుపకయే ఏ టెండరును కాని లేక అన్నింటిని నిరాకరించుటకు హక్కు కలిగియున్నారు

విజయవాడ
15-12-1966 } డివిజనల్ సూపరింటెండెంట్ (మెకానికల్)

పూనా సికింద్రాబాద్ మధ్య మైక్రోవేవ్ పద్ధతి

రు. 1 కోటి ఖర్చుతో పథకం

అమలుకు ప్రత్యేక సంస్థ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 24 సికింద్రాబాద్—పూనా మధ్య రు 1 కోటి ఖర్చు కాగల మైక్రోవేవ్ పద్ధతి కమ్యూనికేషను నిర్మాణపు పనిని త్వరగా పూర్తి చేయు నిమిత్తం హైదరాబాద్‌లో ఒక్రిగ్రేడ్ డైరెక్టర్ అధ్యక్షతన ఒక ప్రత్యేక సంస్థ ఏర్పాటు చేయటం జరుగుతున్నది.

హైదరాబాద్ టెలిఫోన్స్ డిస్ట్రిక్టు మేనేజరు శ్రీ కె. ఎల్. రెడ్డి ఇక్కడొక స్టంట్‌ర్యూలో మాట్లాడుతూ, రెండు వారాలలోగా డైరెక్టరు ఈ ప్రత్యేక సంస్థ అధ్యక్షత స్వీకరించగలరని చెప్పారు.

1968 మధ్యభాగంలో సికింద్రాబాద్ పూనాలమధ్య ఈ మైక్రోవేవ్ పద్ధతి ఆరంభం అయినమీదట హైదరాబాద్ దేశంలో ఇతర ప్రధాన నగరాలమధ్య ట్రంక్ టెలిఫోన్ డయలింగ్ పద్ధతి పూర్తిగా మార్పు చెందగలదని పేర్కొన్నారు.

ప్రధాన నగరాలైన ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు, బెంగుళూరు కో—ఏక్సీయల్ పద్ధతిద్వారా కలిపివేయబడినవనీ, సికింద్రాబాద్—పూనాలమధ్య సంబంధం ఏర్పడినప్పుడు దానిని దేశంలో ఏ కేంద్రముతో అయినా బొంబాయినుంచి సంబంధం ఏర్పరచుకోవచ్చునని శ్రీ కె. ఎల్. రెడ్డి తెలియజేశారు. సికింద్రాబాద్—పూనా మధ్య మైక్రోవేవ్ పద్ధతి ఏర్పాటుకు ప్రాథమికమైన సర్వే పూర్తి అయిందనీ రెండు నగరాలమధ్య, 12 స్థానాలు తాత్కాలికంగా ఎన్నిక చేయబడినవనీ పేర్కొన్నారు.

మైక్రోవేవ్ పద్ధతి ఏర్పడటం పూర్తి అయినప్పుడు సందాదారులు ట్రంక్‌ఫోన్ పద్ధతి ప్రధాన ఆర్టెరీలద్వారా సంబంధంగల కేంద్రాలకు సరాసరి డయల్‌చేసి మాట్లాడుటకు వీలుపుంటుందని ఆయన తెలిపారు. పైన కేబుల్‌పుండే పద్ధతి తీసివేయబడుతుంది గనుక విద్యుత్తు ఏర్పడ నానికి అవకాశం వుండదని వారు అన్నారు

టెలెక్సు సిస్టమ్‌కి మంచి ప్రోత్సాహం లభించిందనీ, ఇక్కడ ఏర్పాటు చేయబడిన 100 లైనుల టెలెక్సు ఎక్సుచేంజికి, 67 కనెక్షనులు అప్పుడే యివ్వటం జరిగిందనీ, ఇంకా 13 కనెక్షనులు ఇవ్వవలసివుందనీ వారు తెలియజేశారు.

సైకిలు, సెకిల్ రిక్షాపైర్లు, మందుల దొంగమార్కెటు

గుంటూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రిలో వర్తకుల అరెస్టు

విజయవాడ, డిసెం. 23—గుంటూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి ప్రదేశాలలో సైకిలు, సైకిలురిక్షా పైర్లు కంట్రోలు ధరలకన్నా ఎంతో ఎక్కువ ధరలకు అమ్ముతున్నారనే అనుమానంమీద విజయవాడ సి. ఐ. డి. శాఖ ప్రత్యేక ఇన్‌టరిజన్సు దళంవారు ఒకవారంరోజులుగా ప్రత్యేక కృషి చేసి దాడులు చేసిన పలితంగా ఆ పట్టణాలలో వలసగురు ప్రముఖ సైకిలు, సైకిలు రిక్షా, పైర్ల వ్యాపారస్థులను అరెస్టుచేసి వర్తిష్టమైన వార్తలు ఆరా తీసారు. 2000 రూపాయలు జరిమానా చేసి పైర్లు కూడా స్వాధీనం చేసుకున్నారు.

రిక్షాపైరు కంట్రోలు ధర రు 8 60 అయితే దొంగ మార్కెటులో గుంటూరులో రు 23లు రాజమహేంద్రవరంలో రు 28లకు అమ్ముతున్నారు. విజయవాడ, ఏలూరుపట్టణాలలో అమ్ముతున్న ధరలు కూడా పైన్నే పేర్కొన్నట్టు వున్నాయి. అలాగే సైకిలుపైరు కంట్రోలు ధర రు 7.05—లుఅయితే దొంగ మార్కెటులో రు 12—లకు అమ్ముతున్నారు.

ఇలాగే కంట్రోలు ధరికన్నా దొంగ మార్కెటులో ఎక్కువ ధరకు అమ్ముతున్న ఒకమందు కూడా ఒకుడులపడింది మలేరియా వ్యాధిని నిరోధించే క్వినైన్—క్లోరోక్విన్ అనే మందు యాంపిల్ 22 పైసలు అయితే 30 పైసలుఅమ్ముతున్నందుకు విజయవాడలో ఒకమందుల వర్తకుని అరెస్టుచేసి 35 యాంపిల్సు స్వాధీనం చేసుకున్నారు.

విజయవాడ సి.ఐ. డి శాఖ ప్రత్యేక ఇన్‌టలిజన్సుదళ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ పి. వెంకట రమణారెడ్డి గుంటూరు, విజయవాడ, ఏలూరు, రాజమహేంద్రవరం ఇన్‌స్పెక్టర్ల సహాయంతో ఈదాడులు నిర్వహించాడు ఇదా ఇరవై అవసర పదార్థాల ధరల విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి నిగా చేస్తున్నారు

విశ్వభారతిలో తెలుగు డిప్లొమా కోర్సు

ఉపాధ్యక్షులు భట్టాచార్య వివరణ

శాంతినికేతన్, డిసెంబర్ 25: వాలుగవ ప్రపంచ కాలంలో తెలుగు, తమిళం ఉర్దూ భాషలలోనూ, రష్యన్ భాషలలోనూ సర్టిఫికేట్, డిప్లొమా కోర్సులను ప్రవేశపెట్టాలని, విశ్వభారతి ఉద్దేశిస్తున్నదని, ఈ ఏడాది చైనా భాషలో వాలుగు సంవత్సరాల పోస్ట్ గ్రాడ్యుయేట్‌కోర్సు ప్రారంభించబడిందనీ, విశ్వభారతి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ కాదంబరీభట్టాచార్య విన్న ఇక్కడ అన్నారు.

విశ్వభారతి విశ్వవిద్యాలయం విద్యార్థుల ప్రవర్తన ఇతరులకు మార్గదర్శకం కాగలంతటి ఉన్నత స్థాయిలో ఉన్నదని ఆయన చెప్పారు.

రాష్ట్ర పైన్సు ఉపాధ్యాయుల సంఘం

నూతన కార్యవర్గం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 23 రాష్ట్ర పైన్సు అధ్యాపకుల సంఘం సర్వోపాధ్యక్షులు శ్రీ ఎల్ ఎన్ నాయుడు అధ్యక్షతన (ఉస్మానియా యూనివర్శిటీ ఎక్స్‌టెన్షన్ సర్వీసుల కో ఆర్డినేటరు) సుల్తాన్‌బజార్ ప్రభుత్వ పైన్సుకాలేజిలో జరిగింది

1966—67 కు యీ క్రింది కార్యనిర్వాహక వర్గం ఎన్నుకో బడింది

అధ్యక్షుడు శ్రీ పి వాగస్వామి మహీంద్ర ఉంవర్సు పైన్సుకాలేజి

ఉపాధ్యక్షులు: రామచంద్రరావు దేశపాండేకేతన, మెమోరియల్ కాలేజి మల్లి పబ్లిక్‌స్కూలు

కార్యదర్శి: శ్రీ శ్యామ్‌ఖండేల్, వార్ సెంట్రల్‌స్కూల్ సికింద్రాబాద్.

కోశాధికారి: శ్రీ ఎ. ఎస్. మూర్తి, వివేక వర్ధని పైన్సుకాలేజి.

ఈదిగువవారు కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకో బడ్డారు.

ఎక్స్‌టెన్షన్ సర్వీసుల మాజీ కోఆర్డినేటర్ శ్రీ ఎన్. కృష్ణారావు, గుజరాతీ విద్యాసందిర్‌కు చెందిన శ్రీమతి శకుంతలా పైగల్, ఆల్. పెయిట్సు పైన్సుకాలేజికు చెందిన శ్రీ టి. ఎస్. కుంజా, శేషమహిమోరియల్ కాలేజి పైన్సుకాలేజికు చెందిన శ్రీమతి బి. సుశీలా మోహన్, శేషమహిమోరియల్ మల్టీపర్పస్ పైన్సుకాలేజికు చెందిన శ్రీ జి. కె. ఎస్. శాస్త్రి, సికింద్రాబాద్‌లోని హిందీవిద్యాలయకు చెందిన కుమారిసుల్తానా.

కొత్త కార్యవర్గం సంఘమును మరుగున పడేసింపకుండా అన్ని విధాల కృషిచేయగలదని కోఆర్డినేటర్ ఆశాభావం వెలిబుచ్చారు. మాజీ కార్యవర్గం తరఫున కార్యదర్శి శ్రీ శ్యామ్‌ఖండేల్, కోఆర్డినేటరుకు సభ్యులకు కృతజ్ఞతలు ప్రకటించారు.

తమిళనాడులో జనసంఘ అభ్యర్థులు: మొదటి జాబితా

వడదార్, డిసెంబర్ 26 : భారతీయ జనసంఘం మద్రాసు రాష్ట్రవిభాగం పార్లమెంటరీబోర్డు, అఖిలభారత పార్లమెంటరీ బోర్డుకు సిఫార్సుచేసిన అభ్యర్థుల మొదటి జాబితాను విన్న ప్రకటించింది.

ఈ జాబితా ప్రకారము మద్రాసు రాష్ట్రంలో 5 పార్లమెంటు స్థానాలకు, 25 శాసనసభాస్థానాలకు జనసంగ్ పోటీచేస్తుంది.

పార్లమెంటరీ నియోజకవర్గాలు, అభ్యర్థులు

ఉత్తరమద్రాసు—పి పి కల్యాణసుందరం

దక్షిణమద్రాసు—ఆర్. ఎం. అవుదాయప్ప వెట్టియార్.

సేలం—ఆర్. సుబ్బారావు.

మధురై—టి. కె తులసిరామ్.

శివగంగ (రామ్‌నాడ్‌జిల్లా)—ఎస్ ఎస్. కె. శర్మ.

శివగంగ (రామ్‌నాడ్‌జిల్లా)—ఎస్. ఎస్. కె. శర్మ.

శాసనసభ నియోజకవర్గాలు, అభ్యర్థులు :

మద్రాసు నగరం :

వాషర్మన్‌పేట—కె. ప్రకటబాబాలాల్.

హార్బర్—వెంకటేశ్వర్లు

పార్కుటవున్—పి పి కల్యాణసుందరం

పురుషవాకం—కె. ఆర్ కృష్ణయ్య

జేమిన్ బ్రిడ్జి—పి. సుందరరాజ

పెరంబూర్ (ఎ)—ఎం. సురాజమూర్తి

ట్రిప్లికేన్—ఎస్ విశ్వనాథ్

తవుజండ్‌పేట్—పి రామకృష్ణన్.

మాంబళం—సీతారామరావు

చెంగల్పట్ జిల్లా :

పెయింట్ థామస్‌మవుంట్—కె కాశీనాథన్

తిరుపోరూర్—వి లక్ష్మీనరసింహన్

కాంజీవరం—పి జీవరత్నం.

ఉత్తర ఆర్కాట్ జిల్లా :

వెల్లూరు—ఆర్. దయాలం.

ఆర్కాట్—ఇ. పార్థసారథి.

సేలంజిల్లా :

సేలం (1)—ఎస్ పి. వాసుదేవన్.

సేలం (2)—ఎస్. ఎస్ రామారావు

రాసిపురం—ఇ. గోవిందరాజ.

శంకరగిరి (ఎ)—పి. రాజ.

కోయంబత్తూరు జిల్లా :

కోయంబత్తూరు (పశ్చిమం)—బి ఎస్ బాలసుబ్రహ్మణ్యం

ఈరోడ్—ఆర్. బాలయ్.

తిరుచి జిల్లా :

ముసిరి—ఎ. రథసారథి,

మధురై జిల్లా :

మధురై (తూర్పు)—ఆర్ వి. శేషాచారి

మధురై (సెంట్రల్)—పి.పి. పెరియస్వామి

తిరుప్పారకుందరం—డి వి. రామన్.

తిరునల్వేలి జిల్లా :

కడయనల్లూరు—ఎస్. రామచంద్రన్

తమిళనాడు భారతీయ జనసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పి పి కల్యాణసుందరం మద్రాసు నగరంనుండి పార్లమెంటు స్థానానికి, శాసనసభ స్థానానికికూడా పోటీచేస్తున్నారు.

కోయంబత్తూరు జిల్లాలో అతివాద కమ్యూనిస్టులపోటీ

మధురై పార్లమెంటరీ స్థానానికి, మధురైజిల్లాలో ఐదు శాసనసభస్థానాలకు అతివాద కమ్యూనిస్టులు పోటీచేస్తారు. పార్లమెంటరీ సీటుకు శ్రీ పి రామమూర్తి పోటీచేస్తారు

శాసనసభ నియోజకవర్గాలు, అభ్యర్థులు :

మధురై (తూర్పు)—కె. పి. జానకి అమ్మాల్.

మధురై (పశ్చిమం)—ఎస్. శంకరయ్య

దిండిగల్—ఎ. బాలసుబ్రహ్మణ్యం. శ్రీ

వేదసెందూర్—ఎస్ వరదరాజన్.

బోదినాయకనూర్—పి. వి. దొరైరాజ.

అతివాద కమ్యూనిస్టుపార్టీ ద్రవిడ మున్నేత్రకజగంతో ఎన్నిక పొత్తు కుదుర్చుకున్నది

కోయంబతూరులో ఎన్నికల ప్రచారము

కోయంబత్తూరు, డిసెంబర్ 26. కాంగ్రెసుపార్టీ, అతివాద కమ్యూనిస్టుపార్టీ నిన్నరాత్రి యిక్కడ రెండువేర్లు ఏకకాలంలో ఎన్నికల ప్రచారమును ప్రారంభించాయి

కాంగ్రెసువారి సభలో మద్రాసు ముఖ్యమంత్రి, తదితర రాష్ట్ర మంత్రులు ఉపన్యసించారు కమ్యూనిస్టుపార్టీవారి సభలో శ్రీ ఇ. ఎం ఎస్ నంబూద్రిపాద్ ఉపన్యసించారు కోయంబత్తూరు అతివాద కమ్యూనిస్టుపార్టీ సేకరించిన రు. 20 వేలు శ్రీ నంబూద్రిపాద్‌కు అందజేశారు

వచ్చే ఎన్నికలలో తాను శాసనసభస్థానానికి పోటీ చేయాలని అతివాద కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రకమిటీ నిర్ణయించిందని శ్రీ నంబూద్రిపాద్ పత్రికావిలేఖరులకు చెప్పారు మంత్రిమండలిలోని ఒక సైంటి నియోజకవర్గము నుండి కేరళ శాసనసభకు శ్రీ నంబూద్రిపాద్ పోటీచేస్తారని తెలుస్తున్నది.

జాతీయ కనీస వేతనం నిర్ధారణకు లేబర్ కమిషన్

శ్రీ గజేంద్రగడ్కర్ అధ్యక్షతను ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 26: కేంద్రప్రభుత్వం సుప్రీంకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి శ్రీ పి. బి. గజేంద్రగడ్కర్ అధ్యక్షతను "మినిమమ్ లేబర్ కమిషన్"ను ఏర్పాటు చేసింది. అధ్యక్షుడుగాక యీ కమిషన్‌లో 12 మంది సభ్యులుంటారు.

సభ్యుల పేర్లు: శ్రీయుతులు వాలీ పౌల్. తాలా, ఎన్. కె. జలాన్, పి. ఆర్. రామకృష్ణన్ (ఎం. పి.), బి. డి. ఖండేల్వాల్, ఎస్. ఆర్ వాసవాడా, ఎస్. పి. దాంగే, జి. రామానుజం, మనోహర్‌కొత్వాల్, ఆర్. కె. మాలవ్యా, రామానందదాస్, రాజారామ్‌శాస్త్రి, బి. ఎస్. గంగూలీ, బి. ఎస్. దాదార్ (కార్యదర్శి).

ఈ సంఘం పరిశీలనాంశాలు యీ క్రింది విధంగా వున్నాయి:

1. ప్రాతంత్ర్యానంతరం కార్మికుల ఉద్యోగ పరిస్థితులలో వచ్చిన మార్పులు, ప్రస్తుత ఉద్యోగ పరిస్థితుల సమీక్ష.

2. కార్మికుల కోసం వున్న శాసనాలు, వాటి అమలు తీరు, ప్రణాళికాకాలమైన అర్థిక ప్రగతి, పొదుపుకు సమాజ లక్ష్యం దృష్ట్యా యీ చట్టాలను వివిధంగా అమలు ఎరవాలి అన్న అంశాలను గురించిన సలహా.

3. కార్మికుల వేతనాల స్థాయి, జాతీయ కనీస వేతనంతో సహా వివిధ పరిశ్రమలలో కార్మికుల కనీస వేతన నిర్ణయం, ఉత్పత్తి పెంపుదలకు ప్రోత్సాహం.

4. కారి కుల జీవన ప్రమాణం, ఆరోగ్య, గృహ, సంక్షేమ, భద్రతా పరిస్థితులు, కార్మికుల విద్య, శిక్షణాసౌకర్యాలు.

5. పారిశ్రమిక భద్రతకు సంబంధించి యిప్పుడున్న నిర్బంధాల పరిస్థితి.

6. యజమానులు—కార్మికుల మధ్యనున్న సంబంధబాంధవ్యాల తీరు

7. కార్మిక చట్టాలు, క్రమశిక్షణా, మార్గాలు, పరిశ్రమలలో సమిష్టి యాజమాన్యం, వివాదాల పరిష్కార మండలులు.

8 కార్మిక వ్యవహారాల అధ్యయనం, పరిశోధనకు వసతులు

ఈ సంఘం గ్రామీణ ప్రాంతాల్లోని కార్మికులతో సహా, పారిశ్రామిక వివాదాల చట్టం క్రిందకు వచ్చే అవిరకాల కార్మికుల పరిస్థితులను గురించి పరిశీలిస్తుంది సాధ్యమైనంత త్వరలో తన నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుంది.

తిరుత్తనికి ప్రత్యేక రైలు

మదరాస్, డిసెంబర్ 26 తిరుత్తని వద్ద జరుగనున్న తిరువుగుళ్ భజనకు హాజరవుతున్న యాత్రికుల సౌకర్యార్థం, దక్షిణరైల్వే అధికారులు డిసెంబర్ 31న మదరాస్ సెంట్రల్ నుంచి తిరుత్తనికి ఒకప్రత్యేక రైలును నడుపుతారు. ఆ రుమనటి రోజున మదరాస్‌కు తిరుగుప్రయాణం నిమిత్తం ప్రత్యేకరైలును నడుపుతారు.

తిరుత్తనికి వెళ్లే యీరైలు డిసెంబర్ 31ఉదయం 7—15కు మదరాస్ సెంట్రల్ నుంచి బయలు దేరుతుంది. తిరుగుబండి ఆమరునటి రోజున తిరుత్తని నుంచి ఉదయం 8—15 కు బయలు దేరుతుంది

డిసెంబర్ 31 సాయంత్రం 7—30 కి బయలుదేరే మదరాస్—అర్కోణం స్పెషల్‌ను తిరుత్తని వరకు నడుపుతారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, డిసెంబర్ 26

1.	తెల్లజొన్నలు	
2	పసుపుజొన్నలు	
3.	పచ్చజొన్నలు	
4	సజ్జలు	126/128
5.	కందులు	80/85
6.	ఎర్రకందులు (విస్పు)	70/72
7.	పెసలు	109/111
8.	మినుములు	130/144 50
9.	అలసంద	
10.	శనగలు	155/175
11.	ఉలవలు	70/75
12.	బొబ్బర్లు	80/95
13.	మిర్చి	180/330
14	చింతపండు	125/175
15.	ఉల్లిగడ్డ	45/55
16	గోధుమలు	130/150
17	ఎర్రగోధుమలు	105/110
18	మక్కజొన్నలు	
19	శనగపిండి	130/138
20.	నువ్వులు	190/240
21.	ఇలాతివప్పు విస్పుది	150/163
22	ఇలాతివప్పు పెద్దది	210/220
23.	ఆముదాలు	150/155
24	వత్తిగింజలు	68/72
25	మంచిమానె	41 25
26	పెదకందిపప్పు	112/114
27	చిన్నకందిపప్పు	95/105
28	మినపప్పు	180/185
29	పెసరపప్పు	146/149
30	శనగపప్పు	
31	సరిశనగపప్పు	112/128
32	అలసపప్పు	
33.	ధనియాలు	14 /170
34.	ఇలాతికాయ	100/125

వెండిమార్కెట్

హైదరాబాదు డిసెంబర్ 26 నుండి రామయ్యగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు. సీదియాబజార్ హైదరాబాదు పోస్టు నంబర్ 43080

1. వెండి 1 కిలోగ్రాము 358.00
2. వెండి 10 గ్రాములు 3.65

మద్రాస్ మార్కెట్

మద్రాసు, డిసెంబర్ 26.

వెండి ధరలు

వెండికిలోగ్రాం	రు 72 00
వెండి చిల్లరధర 10 గ్రాములు రు	కి 5 75

బంగారం ధరలు

(14 క్యారెట్ల బంగారం)

1 గ్రాం చిల్లరగ	9 25
పవన బంగారం 22 కారెట్లు	
1 గ్రాం చిల్లరగా	15 75

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా	
100 కిలోగ్రాములు రెడి రు	408 00

వేరుశనగకాయలు

50 కిలోగ్రాం కోరమాండల్ రు.	156 00

అముదం

100 కిలోగ్రాం	
తిరువత్తూరు	రు. 360 00

కొబ్బరినూనె

ఫ్రీఆయిల్ యన్ యన్. వాల్	
టిన్ను 16 06 కి. గ్రాం	82 00
అంపే	రు. 81 00
రాజా	రు 81 00

వేరుశనగపిండి

(—72 కిలోగ్రాముల బస్తా	
'ఎక్స్‌ట్రాలర్' క్వాలిటీ	రు. 45 50

శాంతినికేతన్ అభివృద్ధికి 2 లక్షల విరాళం

శాంతినికేతన్, డిసెంబర్ 24—విశ్వభారతి ఆచార్య శ్రీమతి ఇందిరాగాంధీకూడా మంత్రి డాక్టర్ బి గోపా రెడ్డి విన్న రెండు లక్షల రూపాయలను ఇచ్చారు విశ్వవిద్యాలయం అభివృద్ధికి దీనిని ఇచ్చారు

అఖిల భారత రవీంద్ర శత వార్షికోత్సవ సంఘం కోశాధికారిగా డాక్టర్ రెడ్డి వ్యవహరిస్తున్నారు లోగడ ఈసంఘం ఆరు లక్షల రూపాయలను పై ప్రయోజనం కోసమే విరాళంగా ఇచ్చింది.

క్రీడారంగం:

డేవిస్‌కప్: తొలివిశేషాలు

మెల్బోర్న్, డిసెంబర్ 26: మరి కొలదినిముషాలకు యిక్కడ కాత్, ఆస్ట్రేలియా (పరుటి ఛాంపియను)లకు జేవిస్ కప్ టెన్నిస్ కట్టకడపటి (ఛాలెంజి రౌండ్) పోటీ జరగనున్నదనగా శ్రీనివాసు లెవ్వరూ భారత్‌కు విజయావకాశం లేదని చెబుతున్నా భారతజట్టు నాన్ ప్లేయింగ్ కెప్టెన్ ఖన్నా మటుకు టెన్నిస్‌లో ఏతణంలో ఏమి జరుగుతుందో ఎవ్వరూ చెప్ప జాలరన్నారు.

భారతీయులు మొట్టమొదటి సారి ఒక్కటనే యువుట జేవిస్ మావారు. సారి సన్మానం జరిగిన సందర్భంలో కప్పును చూడడం జరిగింది.

మెల్బోర్న్ వచ్చినప్పటి నుంచి భార

4 వ పుటకు తరువాయి

రష్యాలో వెయ్యి మె.వా. విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు స్తోమతు

మకావో పట్లు చైనా వైఖరి

రష్యా విమర్శ

మాస్కో, డిసెంబర్ 25 : పోర్చుగీస్ వలసప్రాంతాలైన గోవా, డయ్యూ, డామన్‌ల దాస్య విముక్తికి భారత్ నిర్వహించిన ఘనకార్యం మకావో విషయంలో చైనా చెయ్యలేక పోయిందని సోవియట్ ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" విమర్శించింది. మకావోలోని పోర్చుగీస్ వలస కేంద్రాన్ని చైనా భారత్ అంత దృఢ నిశ్చయంతో నిర్మూలించలేక పోయిందన్నది.

మకావో, హాంగ్‌కాంగ్‌ల వలసప్రాంత స్వరూపాన్ని చైనా సహించడాన్ని విశదంగా విమర్శించింది. మకావోలోని పోర్చుగీస్ వలస పాలకులతో చైనా సమాధానపడడం వలన తత్ఫలితాలనంతో చైనా చేతలు మాట లంత ఘాటుగాదని విరూపిస్తున్నట్లు "ఇజ్వెస్తియా" విమర్శించింది. మకావోలోని ప్రజలకు చైనా ద్రోహం చేసిందన్నది. 1965 లో మకావోను లక్షమంది అమెరికన్ సైనికులు సందర్శించారన్నది. బంగారం, వజ్రాల దొంగ వ్యాపారానికి మకావో కేంద్ర మన్నది.

చైనా, సామ్రాజ్యవాద్య రాజ్యాలు, థాయ్‌లాండ్, మలేసియా, దక్షిణవియత్నాం చైనాలోని ప్రతినిధుల దూస్య సమావేశాలు కూడా మకావోలో జరుగుతూనే ఉన్నాయని.

ఉత్పాదనకు స్తోమతు

శ్రీ జె. వి. నరసింగరావు వెల్లడి : మూడేళ్ల అనంతరం విద్యున్మండలి అధ్యక్షపదవీ విరమణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 25: తదుపరి పంచవర్షప్రణాళికాంతానికి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి ఉత్పాదన శక్తి 1000 మెగావాట్లకు పెరగగలదని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు వెల్లడించారు.

బోర్డు అధ్యక్ష పదవీ విరమణ చేస్తున్న సందర్భంలో శ్రీ నరసింగరావు పత్రికాప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ప్రస్తుతం రాష్ట్రంలో 41ఇ 8 మె.వా విద్యుదుత్పాదన శక్తి గలదని, వాటిలో ప్రణాళికాంతానికి విద్యుదవసరాలు 917 మె. వా మేరకు వుంటాయని అంచనా వేసినట్లు వెల్పారు.

శ్రీ నరసింగరావు యింకా యిట్లా అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి సంతృప్తి కరంగానే వున్నది ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయానికి సరఫరా చేస్తున్న విద్యుచ్ఛక్తి రేటు యూనిట్‌కు 8 పైసలున్నది. ఇదిమిత్తం దేశం అంతటిలోను తక్కువ. ఇదేవిధంగా గృహాలకు వినియోగించే విద్యుచ్ఛక్తికి యూనిట్‌కు 31 పైసలు వసూలు చేస్తున్నారు. మద్రాసులో యీ రేటు 33 పైసలు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి టారిఫ్‌లు సవరించేంతకు వాటిలో పేదలు వాడు ఒక పనుల సంఖ్యను విరుపించటం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరాంతానికి వారు వినియోగం మరిస్తారు.

నేను అధ్యక్షుడు గావున్న యీ మూడేళ్లలోను విద్యుచ్ఛక్తి సరఫరాలున్న గ్రామాల సంఖ్య 4300 నుంచి 5600 కు పెరిగింది. అలాగే విద్యుత్‌సరఫరా వున్న పంపుసెట్లు 30800 నుంచి 64200కు పెరిగాయి. మరో 14000ం పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి కనెక్షన్‌లు యివ్వాలని బోర్డు నిర్ణయించింది. ఇందులో సగభాగానికి అప్పుడే యివ్వటం జరిగింది కూడా.

తెలంగాణాలో ప్రస్తుతం 84మె.వా. విద్యుచ్ఛక్తి అవసరం అని భావించబడుతోంది. ఈఅవసరాన్ని తీర్చేందుకు కొత్త గుడెంలో రెండు టాప్‌పోర్టర్లను పెట్టాల్సిరావచ్చు.

దిగువ పోలేరు ప్రాజెక్టుకు సంబంధించిన నాలుగు యూనిట్లు అమర్చుకు కేంద్రం పాంతికత మంజూరు యిచ్చే పక్షంలో, నాలుగవ ప్రణాళికాంతానికి రాష్ట్రంలో విద్యుదుత్పాదన శక్తి 120. వా. కు పెరిగే అవకాశం కూడా వున్నది."

రాజకీయపత్రికలకు కేంద్రంలోంగ.బాటు

అశోక్ మెహతా ప్రకటనపై తెన్నేటి విమర్శ

విజయవాడ, డిసెంబర్ 25: అయిదవ ఉక్కుఫ్యాక్టరీపై అశోక్ మెహతా చేసిన ప్రకటనకు విచారం వ్యక్తం చేస్తూ ఆంధ్రప్రజా పార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడొక ప్రకటన చేశారు.

అయిదవ ఉక్కుకర్మాగారం విషయమై బ్రిటిష్—అమెరికన్ వివులు చేసిన సిఫార్సు దృష్ట్యా యితర రాష్ట్రాలు ఉక్కుకర్మాగారాన్ని కోరడమనే ప్రసక్తి లేదని ఆయన పేర్కొన్నారు.

విశాఖలో ఉక్కుకర్మాగారం ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు చేసినప్పటికీ, రాజకీయ పత్రికలకు లొంగి కేంద్రమంత్రివర్గం తిరస్కరించింది.

కాలికట్, డిసెంబర్ 25 : అతివాద కమ్యూనిస్టుపార్టీ కేరళ శాఖ నిన్న పెల్లి పరిలో సమావేశమై 17 మంది ముఖ్యులపై క్రమశిక్షణచర్యలు తీసుకొన్నది. వీరిలో రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు యిద్దరున్నారు. మిగిలినవారిలో యిద్దరు జిల్లా శాఖల కార్యదర్శులు, ముగ్గురు మాజీ శాసనసభ్యులు ఉన్నారు

గత ఎన్నికలలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్ శంకర్‌ను పోడించిన శ్రీ కె అనిరుద్ధన్‌ను పార్టీలో అన్ని స్థానాలనుండి తొలగించి, సంవత్సరంపాటు 'సస్పెండ్' చేశారు. శ్రీ ఎ పి అచ్యుతానందన్, శ్రీ ఎ కె జోసెఫ్‌లను సెక్రటేరియట్‌నుండి తొలగించటం జరిగింది

1965 లో పార్టీ సభ్యుల కార్యకలాపాలను గురించి దర్యాప్తు చేసిన కంట్రోల్ కమిషన్ సిఫార్సులను అనుసరించి యీ చర్యలు తీసుకొన్నట్లు తెలుస్తోంది

క్విలన్ జిల్లా కార్యదర్శి శ్రీ మెడిన్ జంజా, డా పి కె కుమారన్, శ్రీ పి కె సంచన్‌లను అభ్యంతరకర చర్యలు పాల్గొనందుకు 'సస్పెండ్' చేయడం జరిగింది

మరోముగ్గురు ప్రముఖ సభ్యులు అనాలోచితంగా పొరపాట్లు చేసినందుకు హెచ్చరించబడ్డారు

విశ్వభారతి పట్టప్రధానోత్సవం సమరికొన్ని వివరాలు

శాంతినికేతన్, డిసెంబర్ 25 ఇటీవల ఇక్కడ జరిగిన విశ్వభారతి స్నాతకోత్సవంలో 298 మంది విద్యార్థులకు డిగ్రీలు,డిప్లమాలు ప్రధానం చేశారు డాక్టర్ సునీతి కుమార్ ఛటర్జీ, శ్రీ రంజన్‌దాస్, ప్రొఫెసర్ వార్డన్ అలెగ్జాండర్ మూర్‌లను "దేశోత్తమ" గౌరవ బిరుదు ప్రదానం చేశారు

విశ్వభారతి విద్యార్థుల నడవడి విశ్వమంతా ఉపాధ్యక్షులు డాక్టర్ కాళిదాస్ బ వైద్యార్థి మెచ్చుకొన్నారు.



కేంద్ర పరిశ్రమ శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్య ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ సొసైటీ 34 వ ఎంగీతోత్సవాలకి వాణీమహాలులో 22 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు. అధ్యక్షుడు శ్రీ ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ ప్రసంగిస్తున్న దృశ్యం.

పంజాబ్, హరియానాలకు విడిగా గవర్నర్లు, హైకోర్టులు

ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రుల అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 : సాధ్యమైనంత త్వరలో పంజాబ్, హరియానా రాష్ట్రాలకు ప్రత్యేకంగా గవర్నర్లు, హైకోర్టులు ఏర్పాటుచేయాలని ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రాన్ని కోరడానికి నిర్ణయించారు.

ఈ యిరువురు నేడు చేసిన ఒక సమిష్టి ప్రకటనలో తమ యీ కోర్కెను కేంద్రానికి వివేదించనికి అంగీకరించినట్లు తెలియజేశారు.

ఈ సమిష్టి ప్రకటనలో యింకా యి వున్నది:

పంజాబ్, హరియానా ముఖ్యమంత్రులు నేటి ఉదయం యిక్కడ సమావేశమై యీ విషయమై రాజ్యసభలో దేశీయాంగ మంత్రి చేసివున్న ప్రకటన దృష్ట్యా తదనంతర పరిణామాలను గురించి చర్చించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంనుండి ఉభయరాష్ట్రాలకు విడిగా గవర్నర్లను నియమించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరనికి యిద్దరు ముఖ్యమంత్రులు నిర్ణయించారు.

హైకోర్టులకు సంబంధించినంతవరకు, రెండు రాష్ట్రాలకు విడి విడిగా హైకోర్టులను నెలకొల్పేందుకు అవసరమైన శాసనాన్ని వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టవలసిందిగా కేంద్రాన్ని కోరనికి యిద్దరు ముఖ్యమంత్రులు నిర్ణయించారు.

ఉభయరాష్ట్రాలకు సంబంధించిన వివిధాంశాలను గురించి ఆ యా రాష్ట్రాలు చేస్తున్న వాదనలు, ప్రతిపాదనలను గురించి సమాలోచనలు జరిపి, ఉభయులకు అంగీకారయోగ్యమైన పద్ధతాన్ని కేంద్రం పరిశీలనకు వివేదించే నిమిత్తం ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులు తిరిగి సమావేశంకావాలని నిర్ణయించారు."

ఢిల్లీలో అరెస్టులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 : ఢిల్లీ అకాలీదల్ సభ్యులు 14 మందిని నేడు పోలీసులు ప్రధానమంత్రి నివాసం బయట అరెస్టు చేశారు.

సంత్ ఫతేసింగ్ కోర్కెలను సమర్థిస్తూ, వీరు యిద్దరు, ముగ్గురుగా ప్రధాని నివాసం వద్దకు చేరారు. వారు ప్రధానికి ఒకమెమొరాండంసమర్పించాలని సంకల్పించారు.

మొత్తంభూమిలో 50శాతానికి సాగు నీటి సౌకర్యాల కల్పన

బెంగుళూరు, డిసెంబరు 25: దేశంలోని మొత్తం భూమిలో సగ భాగానికి వచ్చే 15 సంవత్సరాలలో పాగుకు నీటి సౌకర్యాలు సమకూర్చటం జరుగుతుందని ప్రణాళికా మంత్రి శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ అన్నారు.

మైసూరు, పార్మర్స్ ఫోరం' వదద్దులో ప్రసంగిస్తూ, నీటి సరఫరా గమక పరిగా వుండే పక్షంలో ఒకే భూమిలో ఎక్కువ పంటలు పండించవచ్చునని ఆయన అన్నారు. వాలుగ్రవ పంటలు కూడా పండించాలన్నదే తన అభిప్రాయం అని ఆయన అన్నారు.

ఆదునికీ యంత్ర పరికరాలతో వ్యవసాయంలో నూతన విధానాలను ప్రవేశపెట్టాలని శ్రీ మెహతా సూచించారు. ఈ విషయంగా రైతులంగం తమంతట తామే శిక్షణ పొందాలని ఆయన అన్నారు.

దేశంలో యిప్పుడు నిర్మాణంలో వున్నవి 1200 కోట్ల వ్యయం అయ్యే ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలనీ, వాలుగల ప్రణాళికలో మేజర్ ఇరిగేషన్‌కు గాను రు. 800—రు.900 కోట్లు కేటాయించటం జరుగుతుందనీ ఆయన అన్నారు.

భూగర్భంలోని నీటివనరులను సత్వరం వినియోగంలోనికి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ, తద్వారా సత్వర ఫలితాలు చేకూరేందుకి అవకాశం ఉంటుందని కూడా ప్రణాళికా మంత్రి అన్నారు.

మైనర్ ఇరిగేషన్ విషయంలో కొత్త పద్ధతులను చేపట్టే బదులు జరుగుతున్న వాటిని పూర్తి చేయడం మంచిదని ఆయన సలహా ఇచ్చారు. ఈమైనర్ ఇరిగేషన్ కార్యక్రమంతో పాటు, పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసి వుంటుందని ఆయన అన్నారు. ఇందుసాకోసం వాలుగల ప్రణాళికలో రు 500కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. వచ్చే వాలుగైదు సంవత్సరాలలో దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 2.5 కోట్ల టన్నులకు పెరిగే విధంగా వ్యవసాయాన్ని వృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు శ్రీ మెహతా చెప్పారు.

భూమిశిస్తు రద్దు సమస్య

అశోక్ మెహతా ప్రతికూల్యం

మద్రాసు, డిశంబరు 24 భూమిశిస్తు రద్దు విషయంలో మద్రాసు ప్రభుత్వంవారి ప్రతిపాదన అమలు జరిగితే చాలా విచారించవలసిన విషయం అని కేంద్ర ప్రణాళికల మంత్రి శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ చెప్పారు.

ప్రజల మరింత అభివృద్ధిని కోరుతున్నారని అందుకు సాధనసంపత్తి విషేశంగా అవసరమవుతుందని ఆయన అన్నారు. భూమిశిస్తు రద్దు చేస్తే రైతులు ఆ మొత్తాన్ని కూడా తిని కూర్చుంటారని శ్రీ మెహతా చెప్పారు.

నగరంలోని భూమి తనఖాబ్యాంకుల ప్రతినిధుల సమావేశాన్ని ప్రారంభిస్తూ తన వన్నులలోకున్న పొదువును ప్రోత్సహించడంలో ఎక్కువ ఆసక్తి వున్నట్లు భూమిశిస్తు రద్దు చేయడంవల్ల మిగిలే ధనమును రైతులు ఉత్పత్తిని పెంపొందించే పనులకు వినియోగిస్తే తాము సంతోషిస్తామని ఆయన అన్నారు.

భూమిశిస్తు రద్దుతోపాటు, పైర్లు, పశువుల బీమా పథకాలు అమలు జరిగితే మిగిలే మొత్తమును ప్రీమియం క్రింద చెల్లించే వీలు వుంటుందని శ్రీ మెహతా పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

కృత్రిమంగా ఇన్‌స్యులిన్ తయారీ

హాంగ్‌కాంగ్, డిశంబర్ 25: కమ్యూనిస్టు చైనా శాస్త్రజ్ఞులు, మధుమేహ చికిత్సకు ఉపయోగించే "ఇన్‌స్యులిన్"ను జీవ శాస్త్రదృష్ట్యా చైతన్య వంతమైన పుటకృతులో కృత్రిమంగా తయారు చేశారు.

దీనిని మానవ భావానికి విజయంగాను, అతిమానుష క్రియగాను అభివర్ణిస్తూ పెకింగ్ పత్రిక లన్నీ పతాక శీర్షికలో ప్రచురించాయి.

ప్రకృతి రహస్యాలను తెలుసుకునేందుకు విజ్ఞాన శాస్త్రాల అభివృద్ధికి, చైనా శాస్త్రజ్ఞులు పాటించిన యీ విజయము తోడ్పడుతుందని "లిబరేషన్ ఆర్మీ డెయిలీ" పేర్కొన్నది.

"ఇన్‌స్యులిన్" కృత్రిమంగా తయారు చేయడానికి సంబంధించిన వివరాలను గాని, శాస్త్రజ్ఞుల పేర్లను కాని పెకింగ్ దిన పత్రికలు ప్రచురించ లేదు.

చైనా శాస్త్రజ్ఞులు కృత్రిమంగా "ఇన్‌స్యులిన్"ను తయారు చేసిన విషయాన్ని అమెరికాకు చెందిన డా. క్లాస్ హోప్‌మన్ సెప్టెంబర్ 12 వ తేదీన మొట్టమొదటి సారిగా వెల్లడించారు. చైనా శాస్త్రజ్ఞులు 777 ఆబువులను ఏకం చేసి "ఇన్‌స్యులిన్"ను తయారు చేశారని, యీ విషయాన్ని పశ్చిమ జర్మనీ శాస్త్రజ్ఞులు ధృవపరచారని ఆయన చెప్పారు.

సాధారణంగా "ఇన్‌స్యులిన్"ను జంతువుల నుండి తయారు చేస్తారు.

'నా సమాచారం తప్పు కావచ్చు'

సింహళ ప్రధాని ఒప్పుకోలు

కొలంబో, డిశంబర్ 25: భారతదేశంలో ఆకలి మరణాలు సంభవిస్తున్నాయనీ, బియ్యానికి వివరీతమైన గిరాకీ వచ్చిందనీ సింహళ ప్రధానమంత్రి శ్రీ డడ్లీ సేనానాయకే క్రిందటివారం చేసిన విమర్శలపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చేసినవ్యాఖ్యానాన్ని విని సాయంత్రం ప్రధానమంత్రి సేనానాయకే దృష్టికి తీసుకొనిరాగా, "బహుశా నాకు అందిన సమాచారం తప్పుకావచ్చు" అన్నారు. కాని భారతదేశం, పెద్దమొత్తంలో తృణధాన్యాలను కొనటంకోసం యిప్పుడు మార్కెట్‌లోనున్న సంగతి అందరికీ తెలుసునని ఆయన చెప్పారు.

దేశంలోని ఆహారపరిస్థితిని గురించి తెలియబరచే నిమిత్తం సింహళప్రధానమంత్రి పత్రికా సంపాదకులతో యీ సమావేశాన్ని ఏర్పాటుచేసి ఉన్నారు.

డిశంబర్ 31 న హర్తాళ్ : గోరక్షణసమితి నిర్ణయం

గోవధ నిషేధసమస్యపై పూరీ గోవర్ధన పీఠం అధివతులు జగద్గురు శంకరాచార్యులవారు కొనసాగిస్తున్న నిరాహార దీక్షనట్ల పాలు భూతి పూర్వకంగా డిసెంబర్ 31 వ శాంతి యుతంగా హర్తాళ్ జరపాలని సర్వదలీయ గోరక్షణ మహాభియాన్ సమితి నిర్ణయించింది

గోవధ నిషేధంపై చర్చలకు కేంద్ర ప్రభుత్వం పరితపిస్తుంది

న్యూఢిల్లీ, డిశంబరు 25, గోవధ నిషేధం సమస్యపై ఇప్పుడు ఆందోళన చేస్తున్నవారు 'సరైన వాతావరణం'నెలకొనేందుకు తొందరపడుతూంటే యీ సమస్యకు సంబంధించిన వివిధాంశాలను చర్చించటానికి కేంద్రప్రభుత్వం సిద్ధంగా వున్నది.

శ్రీ మునిసునీల్ కుమార్ నాయకత్వాన గోరక్షక సమితి ప్రతినిధివర్గం నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని ఆమె నివాసంలో కలుసుకొన్నప్పుడు, ప్రభుత్వపు యీవైఖరిని ప్రధాని వారికి వివరించినట్లు తెలుస్తోంది.

దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ "ఉద్రిక్తత లేకుండా ప్రశాంతవాతావరణంతో మాత్రమే ఏ సమస్యలైనా సాధ్యమని స్పష్టం చేశారు.

యు. పి. సిబ్బందికి బర్తరఫ్ నోటీసులు

లక్నో, డిసెంబర్ 25 : గత ఆరు నెలలుగా సమ్మె సాగిస్తున్న ప్రభుత్వోద్యోగులపై యు. పి. ప్రభుత్వం చర్య తీసుకోవాలని నిశ్చయించింది. తదనుసారం 2790 మంది ఉద్యోగులకు బర్తరఫ్ సస్పెన్షన్ నోటీసులను జారీచేయడం జరిగింది.

ఇది యిలావుండగా ప్రధాని శ్రీమతిఇందిరా గాంధి యీనె 31 వ యిక్కడకు రానున్నదనీ, అనాడు సామూహికంగా సెలవుపెట్టి తమ పూర్వ నిర్ణయాన్ని ఉద్యోగులు వాపసుతీసుకోగలరని ఆశిస్తున్నారు.

ప్రధాని అంగీకరించినట్లయితే తాము ఆమెను కలుసుకొని పరిస్థితిని, సమ్మెకారణాలను వివరించడంలో సఫలురమైనట్లు సిబ్బంది ప్రతినిధి ఒకరు చెప్పారు.

షాపు గుమాస్తాల సమస్యలు సత్వరం పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ షాపు గుమాస్తాల సమాఖ్య నాయకుల విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 23:— రాష్ట్రంలో షాపు గుమాస్తాల ఇబ్బందులను తొలగించవలసిన సమస్య ఇంకా అలాగే ఉండిపోయిందని ఆంధ్రప్రదేశ్ షాపు గుమాస్తాల సమాఖ్య 10వ వార్షిక మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ పి. రామదేవ్ విలేకరుల గోష్ఠిలో నేటి ఉదయం మాట్లాడుతూ పేర్కొన్నారు.

ఇతర కార్మికులకు లభ్యం అవుతున్న విధంగా షాపుగుమాస్తాలకు కూడా చట్టబద్ధమైన ప్రయోజనాలు లభించేయాలని వీరు పేర్కొన్నారు.

షాపు గుమాస్తాల పని పరిస్థితులను పరిశీలించి వారికి ఎక్కువ జీతాలను సిఫారసు చేయుటకు ప్రభుత్వం వేతనసంఘం ఒకటి నియమించటం అవశ్యకం. వేతన సంఘం నియమించ వలసిన అవసరం యిదివరకే ఏర్పడింది అని శ్రీ రామదేవ్ అన్నారు. గుమాస్తాకు ప్రావిడెంటువండు సౌకర్యం లేదనీ ప్రభుత్వం యీ విషయంలో సహాయం అందజేయాలని తాయన అన్నారు.

షాపుగుమాస్తాల సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ కె. వెంటయ్య, కార్యదర్శి శ్రీ డి. వెంకటేశం కూడా విలేకరుల గోష్ఠిలో ప్రసంగించారు.

వారంతా ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తికి తమ సమస్యల పరిష్కారంలో ఆసక్తి చూపినందుకు కృతజ్ఞతలు వెల్లడించారు.

షాపు గుమాస్తాల చట్టం అనుసరించి కూడా గుమాస్తాలకు ప్రయోజనం చేకూరే రీతిలో కనీసం చేయదగిన పని కొంత వరకు ఉన్నదని వారు వివరించారు.

1వ ప్రణాళికలో అదనంగా లక్ష గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

సైగాన్‌లో రీఫారియా

అమెరికన్ సైనికులకు వినోద ప్రదర్శనలు

సైగాన్, డిసెంబర్ 25 : సైగాన్‌లోని టాన్‌సన్‌హుట్ విమానస్థావరంలో 10 వేల మంది అమెరికా సైనికులకు "ప్రపంచ సుందరి", భారతీయయువతి కుమారి రీఫారియా, అమెరికన్ హాస్యనటుడు బాబ్ హోప్ నిన్న ఆహ్లాదం కలిగించారు.

బాబ్‌హోప్‌బృందం, అమెరికా సైనికులకు వినోద ప్రదర్శన లివ్వడం నిమిత్తం థాయ్‌లెండ్‌నుంచి వచ్చింది. ఆబృందంలో రీఫారియా ముఖ్యనభ్యురాలు. విమానస్థావరంలోని అరుబయలులో హోప్ పరివారం రెండు గంటలసేపు వినోదప్రదర్శన లిచ్చింది.

ఈ మాసారంభంలోనే ఈ స్థావరంపై వియత్కాంగ్‌వారు రెండుసార్లు దాడిచేయడం గురించి హోప్ ప్రస్తావించి ప్రసంగంలో తెల్ల ఇది ప్రసిద్ధ స్థావరమన్నారు. కమ్యూనిస్టులు నయితం యిక్కడకు రాదలచారన్నారు.

రీఫారియా బంగారుజరీకల నల్ల చీర కట్టుకువచ్చినందికి అమెరికా సైనికుల కళ్లు జిగేలుమన్నాయి. కదిలే రంగంపైకి అమెవచ్చింది. రంగంచుట్టూ అమెరికా సైనికులు గుమిగూడారు.

బాబ్‌హోప్‌ను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ "మీ ఆహ్వానంతో నేను ఉబ్బిపోయాను" అని ఆమె అన్నారు.

స్థానిక అధికారులకు మద్దతుగా సైన్యం

అమృత్‌సర్, డిసెంబర్ 25: నగరంలో శాంతి భద్రతలను నిలబెట్టటకు అవసరమైతే స్థానిక అధికారులకు సహాయం చేయడానికి సైన్యము సిద్ధంగా వుంది.

ఇవాళ ఉదయం నగరంలో సైన్యం పతాకములతో కవాత్ చేశారు. మధ్యాహ్నం 3 గంటలవరకు పరిస్థితి మామూలుగానే వుంది.

ఒరిస్సాలో 8 మంది మంత్రులపై స్వతంత్రపార్టీ అభ్యర్థుల పోటీ

భువనేశ్వర్, డిసెంబర్ 25: ఒరిస్సా స్వతంత్రపార్టీ అభ్యర్థులు ఎనిమిదిమందిని పోటీకుగా ప్రకటించినట్లు తెలుస్తోంది.

ఈజాబితా ప్రకారము, లోక్‌సభలో పారీ ఉపనాయకుడు శ్రీ ప్రతాప్‌కేశరీదేవ్, వచ్చే ఎన్నికలలో కటాండి నియోజక వర్గమునుండి పార్లమెంటుకు పోటీ చెస్తారు. మాజీ శాసన సభ్యుడు శ్రీ యుతిరాజ్ ప్రహరాజ్ చక్రవర్తి నియోజక వర్గంనుండి పార్లమెంటుకు కేంద్రపాయి మంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావుకు ప్రత్యర్థిగా పోటీ చేస్తారు.

ఒరిస్సా స్వతంత్రపార్టీ అభ్యర్థులు రాజ్య మంత్రులపై పోటీ చేస్తారు. ఒరిస్సా స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ కరుణాకర్ దాస్ ఎసుబర్ నియోజక వర్గంనుండి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పి. మణి రవు తాయికి ప్రత్యర్థిగా పోటీ చేస్తారు. సంబల్‌పూర్ నియోజక వర్గంనుండి మంత్రి శ్రీ పద్మనాభ బాబుపై శ్రీ పద్మనాభన్ ప్రత్యర్థి పోటీ చేస్తారు. భువనేశ్వర్ నియోజక వర్గంనుండి మంత్రి శ్రీ సత్యప్రియ మహంతికి ప్రత్యర్థిగా శ్రీ దుర్గా ప్రసన్న పట్టనాయక్, నారాయణ పట్టు నియోజక వర్గంనుండి మంత్రి శ్రీ టి. సంగన్నకు ప్రత్యర్థిగా శ్రీ శివచరణ్ పట్టు పోటీ చెస్తారు.

స్వతంత్రపారీ అభ్యర్థులు, మంత్రుల రాష్ట్ర ఉపమంత్రులపై కూడా పోటీ చేస్తారు.

60 శాసనసభ స్థానాలకు, 13 పార్లమెంటు స్థానాలకు స్వతంత్రపారీ అభ్యర్థులను నిల్చు నిన్న ప్రకటించ బడినవి. ఇతరలభ్యర్థుల పేర్లు పారీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఆమోదించిన తరవాత ప్రకటిస్తారని తెలుస్తున్నది.

తమిళనాడు జనసంఘ అధ్యక్షుని విజ్ఞప్తి

మధురై, డిశంబరు 24: వచ్చే సాధారణ ఎన్నికలలో జనసంఘ అభ్యర్థులను ఎన్నుకోవడం ద్వారా తమ పార్టీకి ప్రజాసేవ చేసే అవకాశం కల్పించవలసిందిగా తమిళనాడు జనసంఘ అధ్యక్షుడు శ్రీ టి. వి. కేశవులుందు వోటర్లకు విజ్ఞప్తి చేశారు తమిళనాడులో జనసంఘం పెద్దఎత్తున పోటీ చేస్తుందంటూ, ప్రజల సద్దతును ఆయన అర్థించారు

రాష్ట్ర జనసంఘ త్రైమాసిక సమావేశంలో అధ్యక్షోపన్యాసమిస్తూ, ప్రజాస్వామ్యమును రక్షించగలది జనసంఘంమాత్రమే అని ఆయన అన్నారు.

కేరళలో 9 స్థానాలకు డి. ఎం. కె. పోటీ

ఎర్నాకులం, డిశంబరు 25: కేరళలో ప్రతిపక్షాలు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ద్రవిడ మున్నేట్ర కజగం 9 శాసనసభ స్థానాలకు మాత్రమే పోటీ చేస్తుందని తెలుస్తున్నది.

యంత్రపరికరాల విషయంలో స్వయం సమృద్ధిసాధనకు కృషి

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 : వార్షిక ప్రణాళికాకాలంలో దేశం మొత్తంమీద అదనముగా లక్షగ్రామాలకు 7 లక్షల పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి వస్తలుచేయనున్నారు.

దేశంలో ఆహార కొరతదృష్ట్యా వార్షిక ప్రణాళికలో ఇరిగేషన్ నిమిత్తం పంపు సెట్లకు విద్యుచ్ఛక్తివస్తలుయికి ప్రాధాన్యము ఇవ్వనున్నట్లు తెలుస్తున్నది.

గ్రామీణ విద్యుద్దీకరణ విస్తరణను లఘు పరిశ్రమల అభివృద్ధికి సాంఘిక, ఆర్థిక అవసరముగా భావిస్తున్నారు.

తృతీయ ప్రణాళికఅంతానికి దేశంలో 53 వేల గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి వున్నది.

వర్తమాన ప్రణాళికలో విద్యుచ్ఛక్తి క్రింద పెట్టుబడి రు. 2080 కోట్లవరకు వుండవచ్చును. ఇది ఇంతవరకు విద్యుచ్ఛక్తి కోసం జరిగిన పెట్టుబడికి సమానము

ఇంతవరకు విద్యుచ్ఛక్తి అభివృద్ధి పథకాలు రాష్ట్రాలవారీగా తయారుఅవుతూ ఉండేవి. వార్షిక ప్రణాళికలో ఇరుగుపొరుగు రాష్ట్రాలను దృష్టిలో వుంచుకొని "రీజియనల్ గ్రిడ్" స్థాపనకు వీలుగా పథకాల రచన జరుగుతోంది.

ఇందు నిమిత్తము రాష్ట్రాలను ఉత్తరము, దక్షిణం, తూర్పు, పడమర, ఈశాన్యం అని అయిదు ప్రాంతాలుగా విభజించి ఆయిదు ప్రాంతీయ ఎలెక్ట్రిసిటీబోర్డులను కూడా ఏర్పాటు చేశారు.

ఒకే గ్రిడ్‌గా నిర్వహించుటకు వీలుగా ఒక ప్రాంతములో చేరిన రాష్ట్రాలలోని విద్యుచ్ఛక్తి విధానాలను సమన్వయం చేస్తున్నారు. ఈ గ్రిడ్‌లో కొన్ని వార్షిక ప్రణాళికాకాలంలో పూర్తి అవుతాయి. ఈ సమన్వయంవలన పెట్టుబడిలోను, నిర్వహణ ఖర్చులలోను చాలా కలసివస్తుంది.

దేశం అభివృద్ధిలో విద్యుచ్ఛక్తియొక్క ప్రాముఖ్యతదృష్ట్యా విద్యుచ్ఛక్తికేంద్రాలు ప్రసారమునకు అవసరమైన యంత్రపరికరాలకు విదేశీయులపై ఆధారపడకూడదని ప్రభుత్వము విధానముగా పెట్టుకున్నది. భారీ విద్యుత్ పరికరాల ఉత్పత్తి ఇదివరకే ప్రారంభమైంది. విద్యుచ్ఛక్తి కేంద్రాలకు కావలసిన అనుబంధ పరికరాల ఉత్పత్తి పెరుగుతున్నది. వార్షిక ప్రణాళికకు రావలసిన యంత్రాలలో మూడు మిలియన్ కిలోవాట్ల శక్తికి కావలసినవి దేశంలోనే తయారు కానున్నవి. క్రమంగా, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి యంత్రాల విషయంలో దేశం స్వయం సమృద్ధముగా మన్నది. అంతవరకు కర్మాగారాల నమూనానిర్మాణాలు గూర్చి విదేశీ సహాయం క్రమంగా తగ్గించుకుంటూ వస్తారు.

ఈ అచ్చివచ్చిన నోటు I.O.B. కి పెడుతుంది

... అక్కడ అది బాగా ఎక్కువగా పెరిగి తా తాపి జీవితానికి ఉపయోగపడుతుంది.

కొన్ని కరెన్సీ నోట్లు చాలా అదృష్టమైనవి. పెంటనే అవు కావవు. అటువంటి నోట్లను కనిపెట్టి భద్రపరచడానికి ఐఒబికి సంపదుడు. మీదుకూడా అచ్చివచ్చిన నోట్లను ఐఒబిలో పూడబెట్టండి. ఆ పూడబెట్టే విధానమెట్లు? పెంటనే మీకు అవసరంలేని వస్తువులను కొనడం మానేయండి వేయాలి. వేరూ మీ భావి జీవితంలోనూకూడా మీకు అచ్చివచ్చిన నోట్లు అదృష్టాన్ని తీసుకువస్తాయి. ఐఒబి మీకు పేవింగ్స్ బ్యాంక్ అకౌంటు, రెకరింగ్ డెపాజిట్ అకౌంటు, అధికంగా వడ్డీ రేటును గిట్టించే సౌకర్యాలను కలిగిస్తుంది. "ఎక్కువ ఆదా చేయుట ఎట్లా" అనే కరపత్రమునకు మీ దగ్గిరి ఐఒబి బ్రాంచిలో కలవండి.

ఐఒబి మీ పరివయానికి ఎంత విన్నదైనా మీ సేవకు సిద్ధమే.

ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు: 151 మౌంటు రోడ్డు, మద్రాసు.2

M. Ct. మృత్యుంజయ చెట్టియార్
K.M. సంజీవ్ జనరల్ మేనేజర్

మీకు సమీపంలోని ఐఒబి బ్రాంచి

అడయార్, 77 పెకండ్ మెయిన్ రోడ్, గాంధినగర్—అమ్బత్తూరు, 122, పాత మిల్క్ హైరోడ్ ఆవడి 11/65 నెహ్రూ బజార్ రోడ్ — అయనావరం, 17-A కొన్నూరు హై రోడ్—కెతీడ్రల్ .. ఐఒబి బిల్డింగ్, 151 కాంటా రోడ్ - చింతాద్రిపేట, 1/10 అయ్యనవల వాయికన్ సిధి, ఎస్ప్లనేడ్ యునైటెడ్ ఇండియా బిల్డింగ్, ఎస్ప్లనేడ్- ఇఒబి మిల్స్ కాంపౌండ్, మూర్స్— కోడంబాక్కం, 133 అర్కాట్ రోడ్-మౌంట్ రోడ్, 167 మౌంట్ రోడ్—మైలాపూరు, 2/93 రాయపేట హైరోడ్—పురసవాక్కం, 38 పురసవాక్కం హైరోడ్—సాంథోమ్, 1, కైత్ కాజిల్ వార్డు సిధి—సైదాపేట, 213 వేతాళ సుబప్పంచెట్టి రో

బాయిలర్ల కర్మాగారం

శ్రీ సంజీవయ్య ప్రశంస

గిద్దలూరు, డిసెంబర్ 25. కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య విప్పలుక్కడికి సమీపంలోని భారీ బాయిలర్ల కర్మాగారమును సందర్శించారు.

ఈ ఫ్యాక్టరీ యీ ప్రాంతములో ఉత్పన్నమైనదనీ, దేశానికి గర్వకారణమైనదనీ సంజీవయ్య ప్రకటించారు.

కర్మాగారం అధికారులు, ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ, యాజమాన్యమువారికి, ఉద్యోగులకు మధ్య వున్న స్నేహపూర్వకమైన వాతావరణమును పరిరక్షించుకోవాలని శ్రీ సంజీవయ్య అన్నారు. మద్రాస రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో కార్మికుల క్రమ శిక్షణను ప్రశంసించారు.

అఖిలభారత వోటర్ల సమావేశము

జనవరి ఆఖరుల్లో న్యూఢిల్లీలో ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25. జనవరి ఆఖరు వారంలో, యిక్కడ జరుగనున్న అఖిల భారత వోటర్ల సమావేశానికి ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుస్సేన్ ప్రారంభోత్సవం చేస్తారు.

వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొనే యీ సమావేశంలో ఎన్నికల సమస్యలలో అవినీతిని అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి చర్చిస్తారు.

అఖిల భారత వోటర్ల కౌన్సిల్ ఏర్పాటికి చెందని సంస్థ. దీని అధ్యక్షులు లోక్‌సభ సభాపతి శ్రీ హుకుమ్ సింగ్.

కాల్పాక్కం అణువిద్యుత్ కేంద్రానికి కెనడా సహాయం: భారత్ అర్థించే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 25. మద్రాసు దానికి భారతదేశం తాను స్వతంత్రం అర్థించిన సమీపంలో కాల్పాక్కం వద్ద భారతభారత ప్రభుత్వం విరించబోతున్న అణు విద్యుత్‌కర గారం విరాణానికి సహాయం చేయవలసిందిగా కెనడాను న్యూఢిల్లీ అర్థించవచ్చునని తెలియవస్తున్నది.

రాజస్థాన్ అణువిద్యుత్ కరాగారంపై మంతనాలు జయప్రదం అయిన అనంతరం ఈ ఆలోచన భారత ప్రభుత్వానికి వచ్చినట్లు అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటున్నారు.

కాల్పాక్కం కరాగారం విరాణానికి కూడా సహాయం విషయమై భారతప్రభుత్వం కెనడాను త్వరలో కనిపించుడవచ్చునని వీరు అంటున్నారు.

వాణిజ్యప్రణాళికలో ప్రారంభించి, ఐదవ ప్రణాళికలో అందులో ఉత్పత్తి ప్రారంభమయ్యేటట్లు చూడాలని భారత ప్రభుత్వం సంకల్పించి వుంది.

మద్రాసుదగ్గర విరించనున్న యీ కరాగారం స్థాపనకు గాను తాను విదేశీ సహాయం కోసం అన్వేషించవలసినట్లు భారత ప్రభుత్వం పూర్వమే ప్రపంచ బ్యాంకువారికి తెలియచేసింది. రాజస్థాన్ కరాగారం కోసం కెనడావారు తయారు చేసిన "బ్లూప్రింట్లు" ఆధారంగా భారతదేశం ఇంజనీర్లే అణువిద్యుత్‌కరాగారం విరాణానికి అవసరమైన యంత్రాలను పరికరాలను చాలవరకు విరించగలరు. కాని అప్పటికి కొన్ని కొన్ని కీలక యంత్రపరికరాలు దిగుమతి చేసికోవలసి వుంటుంది.

రాజస్థాన్‌లో కొత్త "రియాక్టర్" అనువిరించబడిన విద్యుదుత్పత్తి ప్రధానమైన విషయంగా భావించబడుతున్నది.

అమెరికాలో రోడ్ ప్రమాదాలు: చాలామంది మృతి

చికాగో, డిశంబరు 25. క్రిస్మస్ పండుగ సందర్భంగా నిన్న అమెరికా అంతటా అనేక ప్రాంతాలలో ఉధృతమయిన మంచు తుఫాను సంభవించింది. దీని ఫలితంగా వివిధ ప్రాంతాలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో 76 మంది మరణించినట్లు వార్తలు వచ్చాయి.

అంతే జాతీయ భద్రతాసంస్థ వారు మాత్రం కనీసం 650—750 మందైనా యీ రోడ్డు ప్రమాదాలలో మరణించి వుండవచ్చని పేర్కొన్నది. గత సంవత్సరం క్రిస్మస్ సందర్భంగా జరిగిన ట్రాఫిక్ ప్రమాదాలలో 720 మంది మృతి చెందారు.

ఈ మంచుతుఫాను దక్షిణాన వున్న ఒజార్క్ పర్వతాల వద్ద ప్రారంభమై, అట్లాంటిక్ తీరం అంతకూ వ్యాపించింది. కనీసం 13 రాష్ట్రాలకు యీ తుఫాను దెబ్బతగిలింది.

లండన్‌లో వర్షం: 46 గురి మృతి

క్రిస్మస్ పండుగ పెలవుదినం సందర్భంగా భారీవర్షం వల్ల లండన్‌లోని రోడ్లు నానా బీభత్సంగా తయారైనాయి. నిన్న జరిగిన రోడ్డు ప్రమాదాలలో కనీసం 46 మంది మరణించారు.

క్రెమ్లిన్ నాయకత్వాన్ని కూలద్రోయడానికి రష్యాలో రహస్యయత్నం

లండన్, డిశంబర్ 25: అల్బేనియా రాజకీయవర్గాలు చెబుతున్న వార్తలను గనుక విశ్వసించదలంబుటూపోస్తే, రష్యాలో ప్రస్తుత అధికారంలోవున్న నాయకత్వాన్ని కూలద్రోయడానికి రహస్యంగా సన్నాహాలు నడుస్తూవున్నట్లు నమ్మవలసిన పరిస్థితి వుంది. ఈ సన్నాహాలు చాలా పెద్దఎత్తున, విప్లవంకోసం ప్రయత్నాలవలె సాగుతున్నట్లు కూడా అల్బేనియా రాజకీయవేత్తలు చెబుతున్నారు.

ఇది ఇలా వున్నట్లు "గార్డియన్" పత్రికలో విక్టర్ జోర్జా వ్రాశారు. శ్రీ జోర్జా తమ యీ వ్యాసంలో టిరానా (అల్బేనియా రాజధాని) వార్తాపత్రిక "జెరి ఐ—పాప్యులిట్"నుంచి కొన్ని వ్రాతలను ఉద్ధరించారు. ఆ పత్రిక, తనకు రష్యాలో ఈ సన్నాహాలు చేస్తున్నవారినుండి ఒక ప్రణాళికవంటిది అందిందని, ఆ సన్నాహాలు వారు "సోవియట్ రివల్యూషనరీ కమ్యూనిస్టులు (బోల్షివిక్కు)" అని వ్రాసింది ఈ విప్లవకారులు పట్టి "బూరాక్రాట్లకు" విరోధులని, ఇప్పుడు యీ "బూరాక్రాట్లే" దేశాన్ని పాలిస్తున్నారని, వీరి పరిపాలన ప్రజాస్వామ్య ధర్మ విరుద్ధంగా వున్నదని, అందువల్ల వారిని కూలద్రోయడానికి యీ "బోల్షివిక్కులు" ప్రయత్నం చేస్తున్నారని వ్రాసింది.

ఇప్పుడు రష్యాలో ఈ "విప్లవకారుల" తాలూకు రహస్య స్థావాలు కూడా పని చేస్తున్నట్లు ఈ పత్రిక పేర్కొన్నది.

ఇప్పుడు రష్యాను పాలిస్తున్నవారిని వీరు యీ బోల్షివిక్కులు తుడిపిపెట్టివేస్తారని వ్రాసింది.

ఆ బోల్షివిక్కులు తమ ప్రణాళికాపత్రంలో స్టాలిన్‌ను గట్టిగా సమర్థించారట. క్రుశ్చేవ్‌ను గట్టిగా విమర్శించారట చైనావారు, అల్బేనియన్‌లు మాత్రమే క్రుశ్చేవ్ వలలో పడలేదని, వారు నిజమైన కమ్యూనిస్టులని ఆ "విప్లవకారులు" తమ ప్రణాళికాపత్రంలో విశదం చేశారట. "ఇప్పుడు విప్లవ బాధ్యత నుండి వెనుదీయడం అన్నదిలేదు. ముహూర్తం సమీపించింది" అని యీపత్రంలో వున్నదట.

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ నిజమైన వ్యక్తిగతం చిన్ని మీగ తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపై మీకు ఇష్టమగు ఒక పువ్వు పేరున్నూ, మీరు వ్రాయుతేదీ, వేళ మరియు లున్నూ, పరిత్యేక చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిశాస్త్రములో నిష్ణాతులగు మూలములు చేముగుణించి, మీరు కార్డు వ్రాసిన ఒడిలోగాయుతు 12 మాసములలోను మీ యొక్క అదృష్టము, లాభ నష్టములు తీవిత మార్గములు, మీ వ్యవహారములో మీకు జయము, కలుగునో, ఉద్యోగం మీ యింటిలో మంచిచెడ్డల, మార్పులు, ఆరోగ్యవిషయం, పరదేశగమనం, తీర్థయాత్రలు, వివాహం, స్త్రీ సుఖం, సంతానం, విద్యనిష్టలు, లాటరీ, అకస్మాత్‌ద్రవ్యలాభమే దలగువానినిగురించి స్పష్టంగా మహనారీగా వ్రాసి రు 1 25 పైసలకు మాత్రము వి.పి.గా పంపబడును (వి.పి. చార్జీలు (వత్యేకం) రుపట్టి ప్రమాదములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపబడును వివరములకు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేకపోయెడల పైకము వెనుకకు చేయబడును. ఒకసారి పరీక్షించండి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT DEV DUTT SHASTRI, RAJ JYOTISHI
(A M P) POST BOX No. 86, JULLUNDUR CITY.

అఖిలభారత వోటర్ల సమావేశము

జనవరి ఆఖరుల్లో న్యూఢిల్లీలో ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25. జనవరి ఆఖరు వారంలో, యిక్కడ జరుగనున్న అఖిల భారత వోటర్ల సమావేశానికి ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుస్సేన్ ప్రారంభోత్సవం చేస్తారు.

వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొనే యీ సమావేశంలో ఎన్నికల సమస్యలలో అవినీతిని అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి చర్చిస్తారు.

అఖిల భారత వోటర్ల కౌన్సిల్ ఏర్పాటికి చెందని సంస్థ. దీని అధ్యక్షులు లోక్‌సభ సభాపతి శ్రీ హుకుమ్ సింగ్.



సిబా లిమిటెడ్, ఇండియా
పెస్టిసైడ్స్ డివిజన్,
పోస్టు బాక్సు 478, బొంబాయి-1



CIBA 66/146 TEL

డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ ఫారమ్ కెమికల్స్, సంబముర్ రోడ్ పాలమాన్ పేట, విజయవాడ—3. మెసర్స్ మాతా ఎంటర్‌ప్రైజెస్, 3-5-815, హైదరాబాద్.

అమెరికా పలుకుబడుల ప్రమాదం

కెనడా ప్రధాని హెచ్చరిక

మాన్‌ట్రియల్, డిసెంబరు 25. 'అమెరికా నుండి వస్తున్న 'రెడు వలలకు బడుల' నుండి మన మనం కాపాడి రక్షించుకోవడం అవసరం" అని కెనడా ప్రధాని శ్రీ లెస్టర్ పియర్సన్ యిక్కడ పేర్కొన్నారు.

"బ్రాడ్‌పేజ్" అనే ప్రముఖ పత్రికకు యిచ్చిన ఒక ఇంటర్వ్యూలో శ్రీ పియర్సన్ పైవిధంగా పేర్కొన్నారు.

కెనడా ప్రధాని యిలా అన్నారు. "యూరప్‌తో ఉద్రిక్తతలు నడలింది. కాని ఆసియాలో, వియత్నాం పరిస్థితి తీవ్రతరం, ఉద్రిక్తత యేర్పడింది. ఇదొక కొత్త ప్రమాదం. వియత్నాం, కొరియాల సమస్య తీసుకుంటే ఎవరికు ఒకవంగగా నష్టం అవుతుంది కొరియాలో దీనికి మూలమైనదేమిక విజయం సాధించడం అసాధ్యం అన్న విషయం నిర్ధారణ కాగానే ఐక్యరాజ్య సమితి కృషివల్ల 'శాంతిసంధి'అంటూ పేదీ జరగక పోయినా, కాల్పుల విరమణకులంగీకారం కుదిరింది ఆపిమ్మట వెంట వెంటనే సంధి జరగటం శాంతి నెలకొనడం సంభవమైంది. వీటన్నిటి ఫలితంగా కొరియా రెండుగా విభజించడం జరిగింది. వియత్నాం సైతం యిదే సంభవం అని నా అభిప్రాయం."

హైదరాబాద్ సద్ధ జియోఫిజిక్స్ సంస్థ ప్రయోగశాల

జనవరి 3న ప్రధానిచే శంకుస్థాపన

హైదరాబాద్, డిసెంబరు 24: ఇక్కడ నిర్మించనున్న జియోఫిజికల్ పరిశోధనా సంస్థ ప్రయోగశాలకు జనవరి 3 వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి శంకుస్థాపన చేస్తారు.

ఆ ఉత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఈ సంస్థ ప్రయోగశాల, గృహనిర్మాణానికు రాష్ట్ర ప్రభుత్వం 150 ఎకరాల భూమిని విరాళంగా యిచ్చింది

1961 లో యిక్కడ స్థాపించబడిన జాతీయ జియోఫిజిక్స్‌సంస్థ క్రమక్రమంగా విస్తరిస్తున్నది. ఇప్పుడా సంస్థలో సుమారు 70 మంది శాస్త్రజ్ఞులు ఉన్నారు

భూమిపైనా, భూగర్భానికి సంబంధించిన వివిధ సమస్యలమీద పరిశోధన జరపటమే యీ సంస్థ ప్రధాన విధి ఈ సంస్థ జరిపే పరిశోధనలలో, భూకంపాలూ, భూగర్భంలో పర్వతాలు మొదలైనవి వున్నాయి.

ఆసియా అభివృద్ధి బ్యాంకు ఉపాధ్యక్షుడుగా సి. ఎస్. కృష్ణమూర్తి

న్యూఢిల్లీ, డిశంబర్ 25: ఆర్థికశాఖ ఆర్థిక వ్యవహారాల విభాగం—సంయుక్త కార్యదర్శి శ్రీ సి. ఎస్. కృష్ణమూర్తి, ఆసియా అభివృద్ధిబ్యాంకు ఉపాధ్యక్షులుగా నియమితులైనారు. ఈ ఎన్నిక వీక్రగేవంగా జరిగింది శ్రీ కృష్ణమూర్తి 1967 ఆరంభంలో యీ కొత్త పదవిలో ప్రవేశిస్తారు.

ఈ బ్యాంకు ప్రధాన కార్యస్థానం మనిలాలో ఏర్పాటైంది. జపాన్ ఆర్థిక శాస్త్రజ్ఞుడు శ్రీ తకేషి వతనాబే, యీ బ్యాంకు అధ్యక్షులుగా ఎన్నికయి ఉన్నారు.

బ్యాంకు నిబంధనావళి ప్రకారం ఒకరికంటె ఎక్కువమంది ఉపాధ్యక్షులు ఉండ రానికి అవకాశం ఉన్నా, ప్రస్తుతానికి ఒక్క ఉపాధ్యక్షుడు మాత్రమే ఉంటారు.

'మద్రాసులో బియ్యం రేషన్‌లో కోత వుండదు'

భక్తవత్సలం ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 23: న్యూఢిల్లీనుండి వడిక్కడకు తిరిగివచ్చిన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం పత్రికల వారితో మాట్లాడుతూ, మద్రాసులో బియ్యం రేషన్‌లో కోత వుండబోదని చెప్పారు

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోత, ఇక్కడ వంపిణీ అవుతున్న కర్రసరకు రేషన్‌కు పర్తిచేయవలసియుండుతుందని ఆయన తెలిపారు.

బెంగుళూర్ కార్పొరేషన్ రద్దు

బెంగుళూర్, డిశంబర్ 24: బెంగుళూర్ సిటీ కార్పొరేషన్‌ను డిశంబర్ 24 నుంచి మూడు సంవత్సరాలపాటు రద్దుచేస్తూ మైసూర్ ప్రభుత్వం నేడొక అసాధారణ గజెట్‌ను జారీ చేసింది

ఐ.సి.ఎస్ ఉద్యోగి శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యం, పాలనాధికారిగా నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

కేరళ ప్రభుత్వం సచివాలయోద్యోగులు

త్రివేంద్రం, డిశంబరు 24. కేరళ సచివాలయం ముందు మొన్న విరాహారదీక్ష జరిపిన 101 మంది ఉద్యోగులను పోలీసులు బలవంతంగా తరలించుకు వెళ్లినందుకు నిరసనగా, సచివాలయం నుండి మూకుమ్మడిగా బయటకు వెళ్లిపోయిన ఉద్యోగులందరూ నిన్న యథావిధిగా తమ పనులలో ప్రవేశించారు. కాని ఉద్యోగులందరూ 'బాడ్జీలు' ధరించివచ్చారు మొన్న తాము డ్యూటీలో వున్నప్పుడు పరిగణించాలనీ, పోలీసుల జోక్యంపై విచారణ జరపాలనీ వారు కోరారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు, ఉ. 7. మ. 1—50, సా. 7. ఆంగ్లంలో వార్తలు: ఉ. 8. మ. 1—30, సా. రా. 9.

బుధవారం, డిశంబర్ 28

హైదరాబాదు-ఎ

405.4 మీటర్లు

ఉ. 6—00 వందేమాతరం 6—10 భక్తిరంజని 6—45 సూక్తిముక్తావళి 6—50 వాద్యగోష్ఠి 7—15 పాలిత్రి సత్యమూర్తి 7—45 శాస్త్రీయసంగీత 8—30 విఠల్‌రావు ఎల్లాప్రా బాధవ్ క్లారినెట్ 9—00 వాతావరణ సూచన, 11—45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ).

మ. 12—30 (విజయవాడనుండి రిలే) 1—00 మహిళాసమాజం 1—40 చిత్రపద్యే 2—00 లలిత సంగీతం 2—20 కన్నడ పాటలు.

సా. 5—30 స్థానిక ప్రకటనలు, 5—35 లలితసంగీతం 5—50 పద్యపఠనం 6—05 ప్రాంతీయవార్తలు (ఉర్దూ) 6—25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6—30 వ్యాపకాయిక విషయాలు 7—15 దీక్షిత 7—30 భారత దర్శనం 7—35 చిత్ర సీమ 7—45 కాలచక్రం జరుగుతున్నసంఘటనలు 7—55 విరామసంగీతం 8—00 రెండురెళ్లు మూడు (నాటిక) 8—30 చిత్ర సీమ 10—40 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

333.3 మీ

సా. 5—30 నుండి రా. 10—40 వరకు శనివారములు మాత్రము

సా. 5—30 నుండి రా. 11—10 వరకు

విశాఖపట్నం

322.6 మీ.

సా. 5—30 నుండి రా. 10—40 వరకు

89.42 మీటర్లు

ఉ. 6—00 ఎవరె 7—45 ప్రసార సమాప్తి.

62.50 మీటరు

8—00 ఎవరె 9—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీటర్లు

మ. 11—45 వేణువు విలయ విద్వాంసుడు 12—30 ఎ వరె 2—10 గానసుధ 2—20 ఎవరె 2—30 ప్రసార సమాప్తి.

62.50 మీటర్లు

సా. 5—30 ఎవరె 7—15 ఎవరె 9—20 (ఢిల్లీ నుండి రిలే) 9—30 ఎవరె 10—40 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు

ఉ. 6—00 వందేమాతరం 6—10 (హైదరాబాద్‌నుండి రిలే) 6—45) హైదరాబాద్‌నుండి రిలే) 6—50 బజారు ధరలు 6—55 విరామ సంగీతం 7—15 హైదరాబాద్‌వరె 7—45 హిందీ పాటలు 8—30 హైదరాబాద్‌వరె.

మ. 12—30 కార్మికుల కార్యక్రమము 1—00 (హైదరాబాద్ నుండి రిలే) 2—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా. 5—30 స్థానిక ప్రకటనలు 5—35 (హైదరాబాద్‌నుండి రిలే) 5—45 వాద్యబృందము 6—15 ప్రాంతీయవార్తలు 6—25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6—30 పంట సీమలు 7—15 ఎవరె 7—30 ప్రసంగం 7—45 లలిత సంగీతం 8—00 (మద్రాస్‌నుండి రిలే) 9—15 విరామ సంగీతం 9—30 ఢిల్లీనుండి రిలే 9—45 (మద్రాస్‌నుండి రిలే) 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీ ఉ. 6—00 నుండి 11—00 వరకు మ. 11—55 నుండి 2—30 దివరకు సా. 5—30 నుండి రా. 12—00 వరకు 60.30 మీ ఉ. 6—30 నుండి 9—15 వరకు 41.90 మీ మ. 11—55 నుండి 2—30 వరకు 60.98 మీ సా 6—40 నుండి రా. 11—00 వరకు.

ఉ. 6—00 వందేమాతరం 6—05 తుది స్నానై, తిరువెంబావై 6—20 నేటి కార్యక్రమ వివరణ, వాతావరణ సూచన 6—35 అరుల్‌వాక్కు 6—40 బజారు ధరలు 6—45 విరామ సంగీతం 6—50 బలిమగు భారతం 6—55 వాద్య గోష్ఠి 7—30 సామాశై 8—15 కె ఎస్. కృష్ణన్ 8—45 చిత్రగానం 9—15 కమలా శేషాద్రి వయొలిన్ 9—45 వేణువు, క్లారినెట్ 10—00 కె ఎస్. కృష్ణన్ 10—30 మధురగీతం.

మ. 11—55 ప్రాంతీయ శీయిదిగల్ 12—00 కార్మికుల కార్యక్రమము. 12—30 కమలా శేషాద్రి. వయొలిన్ 1—00 (తిరుచ్చినుండి రిలే) 1—30 వాద్యగోష్ఠి 1—45 చిత్రగానం 1—55 వాతావరణ సూచన.

సా. 5—30 మెల్లిశై 5—45 కణ్ణోటం రూపకం (తమిళం) 6—00 విరామ సంగీతం 6—05 ప్రాంతీయ శీయిదిగల్ 6—15 సంగీతోత్సవం 7—30 (తిరుచ్చినుండిరిలే) 8—00 సంగీతోత్సవము 9—15 ప్రసంగం (తమిళం) 9—30 సంగీతోత్సవము 12—00 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

(211.3 మీటర్లు)

ఉ. 6—00 ఎవరె 6—45 ఎ వరె 7—15 సంగీత మంజరి 7—30 ఎవరె మ. 11—55 ఎవరె

సా 6—0ా5 ఎవరె 6—15 విరామ సంగీతం 6—20 స్థానిక ప్రకటనలు, 6—45 వీణ, విలయ విద్వాంసుడు 7—15 చిత్రగానం 7—30 గీతమాలిక 8—00 ఎవరె 9—20 విరామ సంగీతం 10—35 ప్రసార సమాప్తి.

Bessons 296 A 72

SIEMENS

ఎలెక్ట్రికల్ కాంట్రాక్టర్ హరిలాల్‌కు కేబుల్స్ కొనడం గురించి వివరములన్నీ తెలుసు

అతను తక్కువ పొడుగుది కొనవచ్చును. లేకపోతే ఒక కేబుల్ త్రుంచంతటివి కొనవచ్చును.

అతను ఎప్పుడూ సీమెన్స్ వారివె కొంటాడు ఎందుచేతనంటే, త్వరితంగా పని చెయ్యడం, తక్షణమే సర్వీసు మరియు అధునిక సాంకేతిక విజ్ఞానము అతనికి లభిస్తాయి

హరిలాల్‌కు సర్వీసు, సాంకేతిక విజ్ఞానము మరియు వాటిని వెయ్యడం, వెల్డింగ్‌పెట్టడం, టాయింటింగ్ గురించి తక్షణం వివరణ గల సలహా లభిస్తాయి. అతను మూడు మీటర్ల కేబుల్ కొన్నా లేకపోతే త్రుంచ వలసిన కొన్ని తన కాంట్రాక్ట్ పెద్దదా, చిన్నదా అనే విషయాన్ని గురించి, అతనికి ఆత్యవసర ప్రమాదము గల సర్వీసు మరియు పరిష్కరించవలసిన సాంకేతిక సలహా లభిస్తాయి. తమ సీమెన్స్ వారి నుండి కొంటున్నారేమిటి, అని అడుగితే, అతను "ప్రపంచంలో సర్వీస్!" అంటాడు.

ఉత్పాదకులు:
కేబుల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
సీమెన్స్ అర్బనీ లైట్స్ లిమిటెడ్.
డిస్ట్రిబ్యూటర్లు
సీమెన్స్ ఇంజనీరింగ్ & సప్లయింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
అహమదాబాద్, బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, హైదరాబాద్, ఎర్నాకులం, కాన్పూర్, న్యూఢిల్లీ, పాట్నా, పూణా, రాజకోట్ ప్రదేశాలు మరియు మద్రాసు.

ఈ కూపన్‌ను పంపి సీమెన్స్, 134 ఎ, డాక్టర్ పిని కేటాంగ్ రోడ్, కలకత్తా, బొంబాయి-18కు పోస్ట్ ద్వారా వ్రాయండి.

కేబుల్స్‌ను గురించి మరిన్ని వివరములకు పంపండి.
పేరు .....
కంపెనీ .....
.....
ఎడ్రెస్ .....
.....

రీజనల్ డిస్ట్రిబ్యూటర్లు: కోయంబత్తూరు, సేలం, మధుర, నీలగిరి జిల్లాలకు:
వివిన్ & కంపెనీ, వివిన్ హౌస్, టాటాబాద్, కోయంబత్తూరు-12.



మీకే బండి కావాలో అదే ఉంది మాదగ్గర
ఫార్గో
(ప్రిమియర్ ఆటో మోబైల్స్, బొంబాయి వారిచే తయారుచేయబడినది)

ట్రుక్‌కు రూ 30,000 లు లేక టివియస్ బాడీతో బస్‌కు రూ 38,000 లు సొమ్ము అడ్వాన్సును ఏర్పాటు చేయగలము సులభమాసవారీ వాయిదాల పద్ధతిని తిరిగి యియ్యవచ్చు.

ఫార్గో ఎందుకు? త్వరగా బట్వాడాలుచేయుట ఆదర్శమైనది. ఎక్కువగా పేటిని కాని వివిధ ప్రాంతాలలో నడపటానికి వీలుగా సరసమైన ధర.

ప్రత్యేకంగా ఫార్గో ఎందుకు? ఈ కారణాలవల్ల: దిట్టమైన ఛాసిస్ ఫ్రేము లోడు మరియు లోడు షాకులను తట్టుకొని మంచి పేలోడును ఇవ్వడానికి రాక్‌వెల్ స్టాండర్డ్ టిమ్. కెన్. ఆక్సిలు. నాలుగు రకాల ఇంజనులో కావలసినవి తీసుకోవచ్చు. వివిధ అపరేటింగ్ పరిస్థితులలో మన్నికమైనదానిని తీసుకొనుటకు పైవుస్పీడు ట్రాన్స్‌మిషన్స్. 330-మిమి(13")ఒక డ్రైప్లేటుతరకపు క్లచ్ డిస్క్; భారీటాయ్యలను తట్టుకొనుటకు ప్రత్యేకముగా డిజైను కావించబడినది. హెవీ డ్యూటీ ప్రొపెల్లర్‌షాఫ్ట్, ఎదుట స్ప్రింగ్ వెనుక షాకిల్ బ్రాకెట్ మీద పోజిటివ్ స్టాపు.

టివియస్ వాయిదాలపద్ధతిని సొమ్మునహాయం ఏర్పాటుచేస్తారు. రూ 30,000 ప్రతిమాసము మీ ఫార్గో మీద వచ్చే లాభాలనుండి సులభ మాసవారీ వాయిదాలలో చెల్లించవచ్చు. రూ 38,000 లు టివియస్ వారు నిర్మించిన బాడీతో బస్.

ఇంకా వివరాలకు దయతో వీరికి వ్రాయండి:

టివి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మధురై-తిరుచి-తిరువల్వేలి-పుదుక్కోట్టై-శేలం-కోయంబత్తూరు-త్రివేంద్రపురం

టి. యస్. కృష్ణ అయ్యర్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, తిరుచూర్ సి సి. ఆటోమోబైల్స్ లిమిటెడ్, కాలికట్; టి క్విలన్ ఆటోమోబైల్స్, క్విలన్; మహారంజన్ గంగూబి & సన్స్, ప్రైవేట్ లిమిటెడ్, పాండిచ్చేరి. సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు - బెంగుళూరు - విశాఖపట్నం

నెల్లూరు: ది మోటారు సేల్స్ కం. అనంతపూర్ & కర్నూలు; టి. యస్. రమణాథ రెడ్డి, కడప; శ్రీ వెంకటేశ్వర ఆటోమోబైల్స్, బాపట్ల, పి. విఠల్ & కంపెనీ, మంగళూరు మరియు మైసూరు.

TVS

JWT-SF-3735

Printed and published for Nageswara Rao Estates, (Private) Ltd by S. Radha krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras-1. Editor S. Sambhu Prasad. Phones Madras. 29766 29767&21747, Hyderabad:42703